Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 7-1-1944 No. 235

బాల్టికు రాజ్యాల సమస్య

"ఇతరులు జోక్యం కలుగ జేసికోరాదు"

విల్కీ ప్రకటనపై 'ప్రావ్‌డా' విమర్శ

మాస్కో, జనవరి 6:—

బాల్టికురాజ్యాలు పట్టిందు పోలండులసమస్యనూర్చి వెండలువిల్కీ-ప్రాసినన్యాసాన్ని తీవ్రంగ విమర్శిస్తు, ఈవిషయం కేవలం రష్యా ఆంతరంగిక సమస్యయనియు దీనిని పరిష్కరించు విషయంలో విల్కీ-వంటివారు జోక్యం కలుగజేసికోరాదు అధికప్రసంగమని 'ప్రవ్‌డా' పత్రిక ఒక వ్యాఖ్య ప్రకటించినది.

"విల్కీ-ఆశపడ్డట్టున్నాడు" అనే శీర్షికతో నేడు 'ప్రావ్‌డా'లో ఒక వ్యాసం ప్రచురితమైనది. ఏ యుద్ధకాలమందు పరిష్కారమే యిది!- అని వ్యాసకర్త జస్టాపో స్కీ వ్యాఖ్యానించాడు. వివాద కారణం బాల్టిక్ రాజ్యసమస్య.

బాల్టిక్ రాజ్యాల (ఉదాహరణకి పోలండు. ఫిన్లండు) పట్ల సోవియట్, రష్యా వైఖరి అతి ముఖ్యమైన సమస్య; దానిని విషయమై ప్రతి ఒక్క రు సహజంగా ఆందోళిత మానసులైవున్నారని 'న్యూయార్క్-టైమ్స్'లో నూర్వ సంవత్సర వ్యాసంలో సండెల్-విల్కీ ప్రకటించాడు. దానితో వాదు ఆరంభమైనది. ఆ విధంగా విల్కీ ప్రకటించడం అసంబద్ధమని అంటూ 'ప్రావ్‌డా'లో వ్యాసరచయిత ఇలా వ్యాఖ్య చేశాడు:

కేవలం రష్యా ఆంతరంగిక సమస్య

"మొదటి సంగతి బాల్టిక్ రాజ్యసమస్య అనేది కేవలం సోవియట్ యూనియన్ ఆంతరంగిక రాజకీయ సమస్య. విల్కీ ఆ విషయంలో కల్పించుకుని రాకూడదు. బాల్టిక్ ప్రజాతంత్ర రాజ్యములలో సోవియటు రాజ్యాంగ నీతి ననుసరించి ప్రజాభిప్రాయ నిర్ణయం చేసే 'ప్లెబిసైట్' విధానం ద్వారా రాజ్యాంగ స్వరూపం కొనసాగింపని ఎవరైనా బాగా తెలిసికొనవచ్చును. మా రాజనైతిక సూత్రాలని రక్షించుకునే విధానం మాకు బాగా తెలుసునని ఇతరులు గుర్తించవలెను. పోలండు, ఫిన్లాండు దేశములకు సందర్శించిన ఏవిధంగా వర్తించుకో వలెనో సోవియట్ రష్యాకు తెలుసును; విల్కీ సహాయమక్కర లేదు. పోలండు ఫిన్లాండులను ఇతర బాల్టిక్ రాజ్యములతో కలిసి మనతేవేని మాట్లాడకంలో ఆర్థమేమీ కనుపించడంలేదు."

సోవియటుకు విరుద్ధ వైఖరి

విల్కీ వ్రాతలో పూర్వం ప్రపంచానికి విశేషంగా పరిచితమైన సోవియట్ విరుద్ధ వైఖరి ప్రతిబింబిత మవుతున్నదని ప్రావ్‌డా ఆరోపణ చేస్తున్నది. విజయోత్సాహంతో రష్యను సైన్యములు, మిత్రబలములు పాగిస్తున్న పురోగమనమును సహించలేక అభివృద్ధి నిరోధక రాజకీయవాదుల అనుమానములను వెండెల్ విల్కీ వెల్లడిస్తున్నాడట. అమెరికా దేశమునకు రాజకీయంగా ఒక విషమదశ ప్రాప్తించనున్నదని విల్కీ అంటాడే, ఇదేమిటి అతి విచిత్రమైన రాజకీయ తంత్రంగాదా? అని 'ప్రావ్‌డా' ప్రశ్నిస్తున్నది.

విల్కీ-న్యాసం మొదట చూడడానికి నిరపాయంగానే కనపిస్తుందట. గాని చిరకట వద్దేగరికి రచయిత తంత్రజ్ఞుడని తెలిసివస్తుందట. "రష్యాలో అపనమ్మకం కలిగించవద్దు" అనే శీర్షిక, వ్యాసకర్తగా విల్కీ పేరు చూచి, వ్యాసం రష్యాపట్ల అర్యంత మిత్రభావంతో వ్రాసినట్లు పాఠకుడు భావించేలకు గాని నిజానికి అది రాజకీయ తంత్రమే గాని బరువం కాదని 'ప్రావ్‌డా' వ్యాఖ్య. సోవియట్ యూనియన్‌లో అమెరికను ప్రజాని కానికి విశ్వాసం క్రమంగా అధిక మవుతున్నది గనక వారి అభిప్రాయ సారం తాను సమర్థించుకుంటున్నట్లు తోచేలా ఉద్దేశించి సోవియట్ రష్యాపై కొన్ని ప్రశంసావాక్యములను విల్కీ పలికి వారికి 'ప్రావ్‌డా' అభిప్రాయం. పైకి బాగుగా కన్పు, మరుగున మరోకార్థ చేసే పద్ధతి తన కనుక్యాచుని విల్కీ అన్నాడే కాని అదేమి చేసింది అంతేకదా అని 'ప్రావ్‌డా' ప్రశ్న.

భారతీయులకొక ప్రత్యేకనివాస ప్రదేశం

డర్బాన్ కౌన్సిలు ప్లానులు

డర్బాన్, జనవరి 6:—

భారతీయులకొక పరిపూర్ణమైన నివాస ప్రదేశం ఏర్పరచవలెనని డర్బాన్ సిటీ కౌన్సిలు సభ్యులు, సెనటర్లు పార్లమెంటు శాసనసభల సభ్యులూ ఒప్పుకొనిరారు. భారతీయులకు నివాసయోగ్యమయిన స్థల మెంచటియుండాలెనని అంగీకరించబడింది. అది వాణిజ్యకంగానూ పారిశ్రామికంగానూ, న్యాయవ్యవసాయికంగానూ స్వయంపోషకంగా కెగుగాలి. ఇందుకు భారతీయులు, శ్వేతాధికారులు తోడ్పడాలనీ, అల్లాంటి తోడ్పాటు లభించినపుడు పూర్తినివాస ప్రదేశం భారతీయుల కేర్పడగలదని కౌన్సిలువారి అభిప్రాయం.

జర్మన్ నావల ముంపు

లండను, జనవరి 6:—

బ్రిటిషునావికాశాఖనా కీ క్రింది ప్రకటన గానిస్తున్నారు:—

బ్రిటిషు జలాంతర్గాములు మధ్యధరాలో ను యితరచోట్ల జర్మనులకు సంబంధించిన 8 నౌకలను ముంచివేసినవి. ఇందు ఒక పెద్ద టాంకరు వున్నది. మరి రెండు నౌకలు గూడా దెబ్బతిన్నవి. టాంకరు జినోవా సింధుశాఖలో ముంచబడింది. కొన్నాయితోగూడా పోతూండగా ఈ సంఘటన జరిగింది. టార్పెడోలు టాంకరు నెదిక్కినయి. రెండుమార్లు దెబ్బలు తీసేప్పటికి టాంకరు గంగపాలైంది ఆప్రాంతంలోనే ఒక పెద్దసరఫరా నావపై టార్పెడోనొక దెబ్బ తీసెనుగాని ఫలితం తెలియలేదు. ఫ్రెంచి లీపిరా తీరానికావల ఒక తైనాతీ, రెండు ఆయుధద్రవ్యాలు తీసుకుపోయే నౌకలు, మరియొక్క చిన్ననౌక ముంచబడెను. ఏజియన్ సముద్రంలో మధ్యరకం సరఫరానౌక లెమనాస్‌కు దక్షిణాన తెలిత్తా నాస్‌లకు మధ్య మరిరెండు చిన్న సరఫరా నౌకలు ముంచబడెను. ఆ ప్రాంతాలు నుపనే మరియొక చిన్ననౌక పిరంగికాల్పు లవలే బాగా దెబ్బతినెను.

వాషింగుటను అభిప్రాయము

విల్కీపై 'ప్రావ్‌డా' తీసినదెబ్బ అమెరికా, బ్రిటనులకు సైతం హెచ్చరికగా ఉద్దేశింపబడినట్లు వాషింగుటనులో అనుకుంటున్నారని అక్కడి న్యూయార్క్-టైమ్స్ విలేఖరి వార్త.

పోలండు సరిహద్దులలోకి గాని, మరే యితర రాజ్యముల పొలిమేరలలోకి గాని రష్యనుసేనలు పోయినవనగానే అమెరికా బ్రిటనులు అందులోకి కల్పించుకొని రాకుండా వుండవలెనని రష్యా అభిప్రాయమట. వాషింగటను విలేఖరి ఇంకా ఇలా వ్రాశాడు: పోలండు సరిహద్దులలో రష్యను సేనల ప్రవేశం, 'ప్రావ్‌డా'లో ఈ వ్యాసం ప్రకటన ఒకేసారి జరగడం వాషింగటనులో పరిశీలకులకు సహజంగా అనుమానాస్పదమైనది. ఇటీవల జరిగిన రష్యా-జెక్ సంధి కూడా వాషింగటనులో సంతృప్తి కలగలేదు. అంతర్జాతీయ వ్యవహారములలో ఆకస్మికమంటి బహుబడికలు తేలు మార్పులు కొంచెం అధారణం గనుక అది రుచించలేదు.

తను వ్రాసింది రష్యాపట్ల మిత్రభావంతో అయితే తనవైపే 'ప్రావ్‌డా' దూషణకు దిగేనికి అని వెండెల్ విల్కీ ఆశ్చర్యపడుతున్నాడు.

ఆ మారుపుడేమీ దాట్లా కనపడుండి పోయినాడు.

పోలండు, రష్యాలమైత్రికి యత్నం

లండను, జనవరి 6:—

పోలండు, రష్యాల మధ్య ఒడంబడిక కుదిరితే బాగుండునను ధోరణిలో నేడు బ్రిటిషుపత్రికలు వ్యాఖ్యానించినవి.

అమెరికాకు పోలండుప్రధాని ఆగమనం

వాషింగుటను, జనవరి 6:—

పోలండుప్రధాని స్టానిస్లాస్ అమెరికాలో నున్నాడని తెలిసి ఈనగరంలో ఆయన రాకను నిరీక్షిస్తున్నారు.

ప్రభుత్వపు ముఖులతో స్టానిస్లాస్ సంప్రతిస్తాడనీ, పోలండు రష్యాలకు ఒడంబడిక కుదిరితే కుదరవచ్చునని అనుకుంటున్నారు.

పోలాండులో రష్యాసేనల పురోగమనము

సరిహద్దులు దాటి 35 మైళ్లు ముందుకు పోయినవి

మాస్కో, జనవరి 6:—

పోలెండు సరిహద్దులకు పశ్చిమంగా 35 మైళ్ల దూరంలో సార్నీ అనే పట్టణంగలదు. స్లూబ్ నదీప్రాంతమును ఆక్రమించి పోలెసీ వైపుకు చొచ్చుకొనిపోయిన రష్యనుసేన సార్నీ వైపుకు పోవుచున్నది.

పోలెండు సరిహద్దులకు పశ్చిమంగా పోలెండులో రోవ్నో అను పట్టణముకలదు. బెర్డిచేవునుంచి బ్రెస్టులిటోవ్స్కునకు పోయే రైలుమార్గం మీద రోవ్నో కలదు. రోవ్నో ప్రాంతంలోని రోకిట్నో అనే పట్టణాన్ని రష్యనులు పట్టుకొన్నారు.

బెర్డిచేవు ఆక్రమణ

బెర్డిచేవు నగరమును రష్యనుసేన ఆక్రమించెనని మార్షలు స్టాలిను ప్రకటించెను:—

ఆ నగరమును పట్టుకొన్న రష్యనుసేనల గౌరవార్థంగా మాస్కోలో నేటిరాత్రి 224 పిరంగులు 20 పర్యాయములు కాల్చబడునని స్టాలిను ప్రకటించెను.

పెక్కు దినములు యుద్ధముచేసిన పిమ్మట జనవరి 5 తేదీని బెర్డిచేవు నగరమునున్నూ టూరాస్కాచా అను పట్టణమును 60 గ్రామములను రష్యనుసేన ఆక్రమించెను. బెర్డిచేవు అను పట్టణము పెద్ద రైల్వేజంక్షను. యీ క్రేను నైరృతి ప్రాంతంలో జర్మను సేనలకిది గొప్ప ఆయుధపుట్టుగా నున్నది. నిలోప్యాటు అనే నదిని రష్యనుసేన దాటిన పిమ్మట బెర్డిచేవును పట్టుకోగలిగెను. బెర్డిచేవు యుద్ధంలో జర్మనుసైన్యం చాలా నష్టమయ్యెను. చాలామంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుబడిరి. జర్మనుల ఆయుధసామగ్రి విశేషంగా రష్యనుల వశమైనది.

బెర్డిచేవునుంచి షెపిటోవ్కా అను రైల్వేజంక్షనువైపుకు రష్యనుసేన పోవుచున్నది. ఒడెస్సానుంచివచ్చే రైలుమార్గమున్నూ, ఇతరరైలుమార్గములున్నూ, షెపెటోవ్కావద్ద కలియుచున్నవి.

మరొక విజయం

బెలయాసెర్కోవునుంచి దక్షిణంగా పోవుచున్న రష్యనుసేన నీపరునదిమీద నున్న కానెవు అనే పట్టణమును పట్టుకొనుటకై పోవుచున్నది. నేడు బెలయాసెర్కోవుకు 40 మైళ్లు దక్షిణంగా రష్యను సేన యున్నది. విన్నిట్సాకు తూర్పుగా యీ రష్యనుసేన కలదు.

బర్గునది వద్ద ఒక జర్మను సేన రక్షణ శ్రేణిని నిర్మించుకొనియున్నది. ఒడెస్సా-రోవ్నో-విల్నారైలు మార్గము వెంట మరొక జర్మనుసైన్యం రక్షణశ్రేణిని నిర్మించుకొనియున్నది. బెర్డిచేవును రష్యనులు ఆక్రమించుటవల్ల పై చెప్పిన రెండు జర్మనుసైన్యములను భేదించినట్లయినది.

నీపరునది పడియొద్దు పకొనేవు అను చోట మాత్రమే జర్మనులిప్పుడుస్థావరమును ఏర్పరచుకొనియున్నారు. నీపరునది యొద్దున వారికి మిగిలిన కట్టకడపటి స్థావరమిదియొక్కటే. కొనేవుకు 40 మైళ్లు దూరములో ఇప్పుడు రష్యనుసేన చేరియున్నది.

బెర్డిచేవువద్ద ఖైదీలుగాపట్టుకోబడినజర్మనులు గాయపడినట్టియు, హతులైనట్టియు జర్మనుల సంఖ్య 12 వేల వరకు లెక్కతేలినది.

ఇప్పుడు జర్మనులు విన్నిట్సానద్ద నిలువబడి పోరాడుటకు నిశ్చయించిరి.

బిటామీరు ప్రాంతంలో చడ్నోవు అను పట్టణమును 80 గ్రామాలను రష్యనులు పట్టుకొనిరి.

రష్యనుగ్రామాల విధ్వంసం

నోవోగ్రాడు వాలిన్స్కు ప్రాంతంలో గ్రామాలను అన్నింటిని జర్మనులు తగులబెట్టిరి. ఆప్రాంతమును రష్యనులు యిప్పుడు ఆక్రమిస్తున్నారు. మూడురోజులు సంగ్రామమీద స్వాధీనం చేస్తూ ఆ ప్రాంతంలో పోయినప్పటికీ, పల్లెగాని యిల్లుగాని యొక్కటీ కన్పించలేదు. కారణమేమిటంటే, గ్రామాలలోని వారు అడవులలోకి పారిపోయినారు. పారిపోకుండా ఉన్న జనాన్ని జర్మనులు కాల్చి చంపివేశారు.

బెర్నిన్ అనే గ్రామంలో సుర్రాల సావడిలో రష్యనులను బంధించి ఆ సావడికి జర్మనులు నిప్పంటించారు. రష్యను రైతులను వారియిండ్లలోనే వారిని బంధించి యిండ్లు తగులబెట్టిరి. అనేక కుటుంబాలు నిర్వంశమైనాయి.

ఉత్తర రష్యాలో రష్యను పురోగమనం

నెవెలుకు ఉత్తరంగా రష్యనుసేన నోవోసోకోల్నీకి అను రైల్వేజంక్షనును పట్టుకొనుటకై ముందుకు పోవుచున్నది. ఆ పట్టణానికి యిప్పుడు 5 మైళ్ల దూరంలో దక్షిణంగా ఉన్నది. ఈ ఉత్తర రష్యాప్రాంతంలో మంచుగడ్డలతో నేలయంతయును కప్పబడి ఉన్నది. అందువల్ల యుద్ధము ఇచట మందగించినది.

జనవరి 5 తేదీని రష్యాలోని అన్నిరంగాలలోను జర్మనుల తాలూకు 110 టాంకులు 19 విమానాలు నాశనమైనవి.

జనవరి 4 తేదీని 37 టాంకులు 30 విమానాలు నాశనమైనవి.

ఏడ్రియాటిక్ కోస్తాన జర్మను సన్నాహాలు

లండను, జనవరి 5:—

ఏడ్రియాటిక్ తూర్పు కోస్తాన జర్మను రక్షణలు పూర్తి అయినవి. ఈ ప్రాంతాన రక్షణ సన్నాహాలు బందోబస్తులు పూర్తి అయినవి అని జర్మనులేడియో ఇవాళ చెప్పింది.

కోపెన్ హాగన్‌లో

లండను, జనవరి 6:—

కోపెన్‌హాగన్‌లో రెండువార్లు ఇవాళ వుదయం విమానదాడి హెచ్చరికలు జరిగినవనీ, విమానవిధ్వంసక పిరంగులు పనిచేసెననీ డేనిష్‌రేడియో చెప్పినది.

స్పెయిన్ తాటస్థ్యం అంతా బూటకం

"బోల్షివిక్" పత్రికా వ్యాఖ్య

మాస్కో, జనవరి 6:—

స్పెయిన్ తాటస్థ్యంఅంతా పుత్తబూటకమని కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ పత్రిక 'బోల్షివిక్' లో ప్రకటించారు. యుద్ధవ్యూహ రచనకు అతిముఖ్యమైన సాధన సంపత్తిని జనరల్ ఫ్రాంకో జర్మనీకి చేకూర్చినాడని 'బోల్షివిక్' ఆరోపణచేస్తున్నది. ఆ వ్యాఖ్యలో ఇంకా ఇలా వున్నది:—

స్పెయినులోని పెద్దపెద్ద కర్మాగారములన్నీ జర్మనులచేతులలో వున్నవి. ఉదాహరణానికి హిస్పానో, సుయిజో, వల్కనో భాష్పరేలు సంపూర్ణంగా జర్మనులకొరకే పని చేస్తున్నవి. అనేక వేలమంది స్పెయినునుండి వెళ్ళి, రణరంగంలోనుండి జర్మనులను విడుదలచేశారు. స్పెయినువల్ల నేగాక, స్పెయిన్ ద్వారా యుద్ధసామగ్రిని అధికంగా జర్మనులకు లభ్య మవుతున్నది.

రష్యాలో స్పెయిను సేనలు లేవని అధికార ప్రకటన

మాడ్రిడ్, జనవరి 6:—

రష్యారంగంలో ఈ మధ్యన కొన్ని స్పెయిన్ బ్లూ డివిజనుకు సంబంధించిన పైనికులు కొందరు పట్టుపడిన సందర్భంలో స్పెయిన్ సేన లేవీ రష్యాలో లేవని అధికార రీత్యా ప్రకటించబడింది. ఆగస్టు 1941 నుంచీ తూర్పురంగంలో పోరాడిన బ్లూడివిజన్ మూడువారాలక్రితమే తిరిగివచ్చినదట.

బ్రిటిషు వైఖరి

లండను, జనవరి 6:—

స్పెయినుకు సంబంధించిన ఏసేవగాని రష్యాలో వుండటం స్పెయిను తాటస్థ్యానికి భంగకరమనీ, చాలా అసంతృప్తికర మనీ ఖండితంగా బ్రిటిషుప్రభుత్వం స్పష్టం చేసిందని లండనులో ప్రకటించబడింది. తూర్పురంగంలో స్పెయిను బ్లూ డివిజనులో అధికభాగం ఇంకా పోరాడుతూనే వుందని రష్యా గావించిన ప్రకటన అనంతరం ఈ ప్రకటన వచ్చింది. స్పెయిను ప్రభుత్వం పదింట తొమ్మిదిసార్లు ఉపసంహరించుకొన్న బ్లూ డివిజనును గూర్చి రష్యను ప్రకటన సంబంధించియుండు ననుకొనుచున్నారు.

బొగ్గు ఉత్పత్తి పంపకం

ఇండియా ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించును

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, జనవరి 6:—

ఇండియా ప్రభుత్వంవారు రాకుసిబ్బంది ఉత్పత్తి పంపకం విషయంలో ఘట్టి కంట్రోలు పద్ధతి అవలంబింప నిశ్చయించిరి. కోలు కమిషనరుద్వారా మాత్రమే బొగ్గు నిర్వయం పంపకంజరుగును. బొగ్గు కావలసిన పరిశ్రమలు, తదితరులు కోలు కమిషనరుకి రమకు ఎంతకావాలో తెలుపుకోవాలి. బొగ్గుగనుల యజమానులు తమ గనులలో గత మూడేండ్లలో సగటున ఎంత ఉత్పత్తి అయినది తెలిపి, కనీస పరిమితియైన ఉత్పత్తి చేయ నిర్బంధించ బడుదురు.

రైల్వేల పునరుద్ధరణ

రైల్వేబోర్డు సభ్యులగు మిస్రాగారు, యిటీవలివరకు ఇ. బి. ఆర్. ఏజెంటుగ నున్నవారు, యుద్ధానంతరం ఇండియను రైల్వేల పునరుద్ధరణ స్కీములను తయారుచేయ ఇండియా ప్రభుత్వం వారిచే నియమింపబడినట్లు తెలియుచున్నది. యుద్ధానంతరం రైల్వేలకు విమానమార్గాలు రోడురవాణా పోటీలు యెక్కువగ నుండును. రైల్వే కంపెనీలే విమానమార్గాలు రోడురవాణా ఏర్పాటులుచేసి నిర్వహించవలసి యుండునని సర్ ఎడ్వర్డు బెంటుహాలు గారు బడ్జెటు ఉపన్యాసములో చెప్పియుండిరి.

మిశ్రగారు మూడు 5 సం॥ల కార్యక్రమములను తయారుచేయుదురు. 3 పతరగతి ప్రయాణీకులకు ప్రతి ఒకరికి యిప్పటివలె 12 అంగుళముల స్థలంకాక, 24 అంగుళముల స్థలం ఏర్పాటు చేయుటకును, మెయిలుబండ్లలో 3 వ తరగతి లేకుండాను, యితర రైళ్లలో 1 వ తరగతి లేకుండాను, 3 వ క్లాసు రిజర్వేషనుకి యేర్పాటు చేయుటకును, ఆలోచనయందున్నదని తెలియుచున్నది.

మందుల కంట్రోలు

ధరల సవరణ

25-1-44 తేదిని ఔషధముల కంట్రోలు సలహాకమిటీ సమావేశమగును. ఔషధముల కంట్రోలుధరల సవరణ గవర్నమెంటు వారు ఇంతకు పూర్వం ప్రకటించియున్నారు. ఆకంట్రోలుధరలలో కొన్నింటిని సవరించునిమిత్తమై యీ సలహాసంఘం సమావేశమగుచున్నది. మొదట ప్రకటింపబడిన ఔషధముల కంట్రోలుధరల జాబితాలోని "బి" భాగంలోని ధరలమార్పులు రాబోవువారంలో ప్రకటిస్తారు. "ఏ" సర్దు భాగంలోను "సి"సర్దు భాగంలోను ఉన్నటువంటి ధరలను మార్పుచేసేవిషయమై యీ సలహాసంఘం చర్చించును.

పప్పుదినుసుల కంట్రోలు

ఇండియా ప్రభుత్వంవారు మినుములు, పెసలు, సంక్రాంతి పంటనుంచీ, కందులు, సెనగలు, చారపప్పు రాబోయే పునాస పంటనుంచీ కంట్రోలు చెయ్యబడునని ప్రకటిస్తున్నారు. గత సం॥రం ఇండియా మొత్తం 11 రాష్ట్రాలలోనూ 30 లక్షల టన్నుల పప్పు ధాన్యములు పండెను. సంయుక్త పరగణాలలో అన్నిరకాల పప్పు ధాన్యాలు పండును. బొంబాయి, మధ్య పరగణాలలో కందులు విశేషంగా పండును. మిగిలిన రాష్ట్రాలలో ముఖ్యమైన పప్పు ధాన్యము లన్నియు పండును. ఏ పప్పు ధాన్యమెంతెంత పండునో సగటు అంచనాలు ఇంకా తేలలేదు.

19 శుద్రోగుల మరణం

కలకత్తా, జనవరి 6:—

కలకత్తా ఆసుపత్రులలో 19 సరు శుద్రోగులు మరణించారు. 15 మంది క్రొత్త రోగులను చేర్చుకున్నారు. 11 మందిని బయటకు బంపారు.

ఎస్. ఎ. బ్రెల్వీగారు

బొంబాయి, జనవరి 6:—

అ. భా. వార్తా పత్రికా సంపాదకుల అధ్యక్షులైన ఎస్. ఎ. బ్రెల్వీగారు ఇవాళ రాత్రి బయలుదేరి మద్రాసుకు పయనమైరి.

'భారతదేశాన్నంతా సంతృప్తిపరుపవలెను'

లండనుపత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు కానేజవాబు

లండను, జనవరి 6:—

నేడు జరిగిన పత్రికాప్రతినిధుల సభలో భారతదేశము నందలి రాజకీయపరిస్థితుల విషయమై రిచార్డు కానేగారిని పలువురుప్రశ్నించిరి.

'జపాను యుద్ధసరుకులపట్టాసమగు బెంగాలులో నేను శాంతి ప్రసరింపజేసినట్లనను, సంతృప్తి యేర్పరుపవలెనని లూయీ మౌంటు బాటను ఆశించుచు' అని తెలియ గోలో కానీగారు చెప్పిన విషయమును పురస్కరించుకొని భారత పత్రికాప్రతినిధి ఒకరు యిట్లు ప్రశ్నించెను:— "భారతదేశమంతటిలోను శాంతి సంతృప్తి యేర్పడనిది బెంగాలులో ప్రజలెట్లు సంతృప్తులై యుండెదరు? కేంద్రమునందు బలీయమగు జాతీయ ప్రభుత్వ మేర్పడుపని యెటులను, వెంటనే భారత స్వాతంత్ర్యమును ప్రకటింపని యెడలను భారతదేశ ప్రజలకు సంతృప్తి కలుగజేయుట దుర్ఘటమని మీరు తలపరా?"

కానే ప్రత్యుత్తరము

లూయీ మౌంటు బేటను విషయమై అప్పుడు దిజ్మాత్రముగా ప్రస్తావించినప్పుడు నేను సంకుచిత భావమును ప్రదర్శించితిని. అప్పుడు నా దృష్టియంతయు బెంగాలు పైనే యుండెను. భారతదేశ ప్రజలందరు సంతృప్తులై యుండవలెనను విషయమును నేను అంగీకరించుచున్నాను. అప్పుడు నేను బెంగాలు స్వార్థమును విచారించి సంకుచిత భావముతో మాట్లాడితిని. యావద్భారత దేశమునకు సంబంధించిన రాజకీయ సమస్యనుగూర్చి నేనిప్పుడేమియు చెప్పదలచుట లేదు. నేను భారతదేశమునకు వెళ్లబోవుచున్న సమయమున యావద్భారత రాజకీయ సమస్యనుగూర్చి వివరించుట సమంజసముకాదు.

ఆస్ట్రేలియాలో రంగుభేదము

ఆస్ట్రేలియా యందలి భారతీయులపై రంగుభేదముమీద నాధారపడు నిషేధములు చాల తీవ్రముగా అమలుచేయబడుచుండెనా యని ఒక సృచ్ఛకు డడుగగా, కానీగారిట్లు చెప్పిరి:—

"ఈ సమస్యను పరిష్కరింప బూనుకొనవలెనని నన్ను కోరుచున్నారు. ఆస్ట్రేలియా ప్రతినిధిగా నేను భారతదేశము వెళ్లుట లేదు. బ్రిటిషు పౌరునుగా భారతదేశము వెళ్లుచున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వమువారు పరిష్కరించు పద్ధతులకు నేను జవాబుదారీగా నుండజాలను. నాకు బాధ్యతలను సమర్థించుటగాని, సమర్థింపకపోవుటగాని నా పని గాదు. నేను లండనులో నున్న కాలములో సగము కాలము బెంగాలు ఆహార సమస్య విచారణతో గడపితిని. ఇందు విషయమై నేను కెనడావంటి యితర ప్రభుత్వములతో సంప్రదించుట లేదు. ఇందేగూడ కార్యాలయము వారితో సంప్రదించుచున్నాను."

జీతము విషయమై యడుగగా తన పనికి తగినంతజీతము లభించునని తెలుపబడెనని యు, యితరులకు తాను చేసిన ఉద్యోగములలో గూడ ఏపనికి యెంత జీతమివ్వవలెనో అంతే యిచ్చుచుండిరి గాని యెక్కువ యివ్వలేదనియు ఆయన చెప్పెను.

బెంగాలువందలి రాజకీయ ఖైదీల విషయమడుగగా యిందు విషయమై దీర్ఘమగు ఉపన్యాసము నొకదానిని తాను చదివియుండెననియు, ఇందు విషయమై తన స్వకీయాభిప్రాయము లింకను పరిణతి చెందలేదనియు ఆయన చెప్పెను. కేంద్రమునందలి ప్రభుత్వముతో స్వయముగా మాట్లాడుచుండు టవసరమగుటచే ఒక సంవత్సరకాలములో తిరిగి తాను లండనురానాశించుచుండెనని ఆయన చెప్పెను.

బెంగాలు ప్రభుత్వమువారును, తానును పరిష్కరింపవలసిన సమస్య లెంత క్లిష్టమైనవో లండనులో నుండగా తనకు బాగుగా తెలియవచ్చెననియు, మధ్యప్రాచ్యములో తనకు కలిగిన అనుభవము వన్నిటిని తాను బెంగాలు ప్రభుత్వమువారికి తెలియజేయుననియు, బెంగాలు సమస్యను పరిష్కరించుటకు ప్రధాన మంత్రి లగాయతు చిన్న సుబాస్తా వరకు అందరు మహత్తరమైనకృషి గావింపవలసి యున్నదనియు కానేగారు ప్రారంభమున నుడివిరి.

కలకత్తా, జనవరి 6:—

1870 మైళ్ల దూరాన సుమాత్రాదీవిలో తెల్లవారుజామున 3-49 గంటలకు భూకంపం వచ్చినట్లు ఆలీపూర్ భూకంప సూచిక యంత్రమూ, కొలాబా (బొంబాయి) యంత్రముగూడా తెలుపుతున్నవి.



వివరములకు:—నవాల్‌చంద్ లాలూచంద్,
బారియా బిల్డింగు, పైధోనీ, బొంబాయి. — సాదర్ బజారు, ఢిల్లీ.

కావలెను

[illegible] గ్రామములలోను [illegible] 15 [illegible] 30/- [illegible] ఘనపరచుటకు [illegible] కావలెను [illegible] వారు [illegible] సమీపించగలరు. [illegible]

నోటీసు

కర్నూలు జిల్లా ముసనబు కోర్టు
O S No 356 of 1943

[illegible] ప్రతివాది [illegible] 29-1-44 తేదీన [illegible] వారు [illegible] వారి మనవి చేసుకోగలరు.

సి. సత్యనారాయణ,
[illegible]

టెండరు

తెనాలి మున్సిపాలిటి, తెనాలి.

తెనాలి మెయిన్‌రోడ్డుకు 2 ఫర్లాంగుల 140 అడుగుల పొడవున 4 అంగుళాలు [illegible] వేయుటకు ఎస్టిమేటు రు 12,900/- తెనాలి మున్సిపలు కమీషనరుగారి ఆఫీసులో తే 17 జనవరి 1944 న సాయంత్రము 5 గంటలవరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. ప్రొపోజిట్ డిపాజిట్ మెంటు ద్వారా స్థలము చేయాలను వెంకటరు డిపాజిటు రు 400/- [illegible] 25-3-1944 లోపల పూర్తి కావలెను. కాంట్రాక్టు చిత్రములు [illegible] కోటేషన్లు (టెండరు ఫారముతో సహా) రు 8/- [illegible] పనులు కమీషనరుగారి వద్దనుండి పొందవచ్చును. [illegible] రు 8/- వారపు యివ్వబడును.

తెనాలి, 5-1-44 } (సం.) హెచ్. ఎ. ఖాన్, కమీషనరు.

ఆంధ్రసర్వస్వము

నర్ మల్లా వెంకటసుబ్బారావుగారు, (ఎక్స్ మైసూరు జస్టిస్ మదరాసు) ఇలా వ్రాస్తున్నారు
"ఈ గ్రంథము సమగ్ర విమర్శ పరిశీలనము. [illegible] పరిశోధనాఫలితమును ప్రకటించబడిన [illegible] విమర్శనము"

త్రిలింగాంధ్ర బొమ్మలు సంపాదనము తెలుగు పత్రికలు 600 పుటలు. 400 చిత్రములు. వెల 8-0-0 పోస్టేజి ప్రత్యేకము

విశాలాంధ్ర పబ్లిషర్స్,
[illegible] రోడ్, రాయపేట, మదరాసు

అశోకా-పిల్స్

స్త్రీల జననేంద్రియ సంబంధమైన రోగాలను [illegible] ఈ దివ్యౌషధము అమూల్యమైన ఫలితములనే [illegible] స్త్రీల గ్రంథుల బలహీనత వల్ల [illegible] మిక్కిలి శ్రేష్ఠమైనది. ఋతుస్రావములకు బాగుగా పనిచేయును [illegible] (3)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 - Calcutta

[illegible]

ఆరోగ్యలక్షణాలను, పక్షవాతము లోను, గ్లాళ్ళను, నపుంసకత్వము ఎంతో వ్యత్యాసం లేదు దాని నాణ్యాన్ని తుప్పుపట్టకుండా కాపాడుతూ ఏ కీటకాదులు, చిడ్డిలను ఆలోగుణాలు పుంచుకుండ

SUNSHINE Glaze

సన్‌షైన్ గ్లాజ్
[illegible]
G 4

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య శు॥ త్రయోదశి
1944 సం॥ జనవరి 8 శనివారం
శ్రీ త్రి మ 2-4 మృగ రా 2-59 వర్జ్యం
ఉ 7-50 ల 9-30 కు
శు॥ చతుర్దశి జనవరి 9 ఆదివారం
[illegible] మ 2-40 అర్ద్రా తె 1-22
వర్జ్యం తె 11-52 ల 1-34 కు

ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ పుష్య శు॥ ద్వాదశి
శుక్రవారము

సోవియటు విజయములు

రష్యారంగమున సోవియటు సేనలే వారము సాధించిన అద్భుత విజయములు శత్రులకే గాక మిత్రులకు గూడ దిగ్భ్రమ గల్గించుచున్నవి. పదిదినముల క్రిందట జర్మనుసేన లీరంగమున భీకర మగు తీరుగుదాడుల సాగించి, రష్యనులను వెనుకకు నెట్టుచున్నవి. ఆ సంరంభమున, జర్మనులు కీవునగరమును గూడ తిరిగి ఆక్రమించుకొన గల్గుదురాయని పలువురు శంకించిరి. కాని, గత పదిదినములలో నా స్థితి యంతయు ఒక్కసారిగ మారిపోయినది. సోవియటు సేనలు జర్మను దాడుల పూర్తిగ తిరుగగొట్టుటయె గాక, జర్మను రక్షణపంక్తుల నన్నిటిని ఒక్కసారిగ నిర్మూలించి, 1939 సంవత్సరపు సరిహద్దుల చేరుకొనినవి. గత నాలుగైదురోజులలో నచటనుండి గూడ సంరంభించి, శరవేగముతో పోలండులోనికి చొచ్చుకొని పోవుచున్నవి. సోవియటునాయకు లిటీవల ప్రారంభించిన శీతకాలపు దండయాత్రా వ్యూహమువలన, జర్మనులను రష్యా సరిహద్దులనుండి వెడలగొట్ట గలరని మిత్రనాయకు లనుకొనుచున్నారే. కాని అట్టి మహావిజయ మింత త్వరలో సాధింపబడు నని యెక్కువమంది తలంచియుండరు.

పోలండులో సోవియటు సేనల విజయయాత్ర యింకను నిరంతరాయముగ సాగుచునే యున్నది. జర్మను సేన లెచటను, ఉప్పెన వెంటమువంటి సోవియటు వాహినుల నడ్డగింప గల్గుటలేదు. జర్మను సైనికయంత్ర మీరంగమున నింత ఆకస్మికముగ నిలచిపోవుటకు కారణమేమి? తిరుగుదాడులలో గల్గిన అపారమగు నష్టములతో జర్మను సేనలు పూర్తిగ నిర్మూలమై పోయినవా లేక జర్మను సేనానులు రష్యాలో ప్రతిఘటన ఉచితము గాదని నిర్ణయించుకొని, ఆకస్మికముగ పోలండులోనికి ఉపసంహరించుకొన నిశ్చయించిరా? ఈ ప్రశ్నల కిపుడు నిజమగు సమాధానము దెలియుట కష్టము. జర్మను పరాజయములకు నిలో నేది కారణమైనను, ఈ ప్రాంతమున సోవియటు విజయములవలన, యుక్రేనియా దక్షిణ భాగమందలి జర్మనుసేనలస్థితి చాల ప్రమాదకరమైనది. బెర్డిచేవు నగరమింకు కొనినవి సోవియటు సేనలిపుడు ఆ ప్రాంతమునుండి రష్యను సేనలమీద రుమేనియా సరిహద్దుల వైపును, నల్లసముద్ర తీరమునకును విజృంభించుచున్నవి. అవి తమ లక్ష్యములు చేరినయెడల, కీవరునటి మలుపునం దింకను నిలచియున్న లక్షలకొలది జర్మను సేనల స్థితి విషమమగును. ఆ ప్రమాదము నుండి తప్పించుకొనవలెననినయెడల, వెంటనే నీపరునదీ ప్రాంతమును ఖాళీ చేసి, రుమేనియాలోనికి ఉపసంహరించుకొను నొక్కటే జర్మనులకు గల మార్గము.

సోవియటు సేనలు పోలండును ప్రవేశించుటయు, రుమేనియాను సమీపించుటయు, మిత్ర రాజకీయ రంగములయందు గూడ కలకలము కల్గించినది. పోలండు దేశపు స్వాతంత్ర్య రక్షణార్థము బ్రిటను అమెరికాలు జర్మనీపై సంగ్రామమున దిగెననువిషయమును జ్ఞప్తికి దెచ్చుకొనుచో, ఇందెట్టి ఆశ్చర్యమును గలదు. 1939 లో జర్మనీ పోలండు పడమటిభాగము నాక్రమించుకొనుచున్న సమయముననే, సోవియటుసేనలు పోలండు తూర్పు భాగము నాక్రమించెను. ఆ ప్రాంతమంతయు రష్యాకు చేరవలెననియు, దానిని పోలండునకు తిరిగి యివ్వదలచుకొన లేదనియు సోవియటు అధికారు లపుడు ప్రకటించిరి. ఇపుడును ఆ నిశ్చయమునే వెల్లడించుచున్నారు. పోలిషు నాయకుల కిది గాఢమగు సంతాపము గల్గించియుండుట సహజము. ఇంగ్లండునందును, అమెరికాయందును గూడ, చాలమంది ఈ చర్య న్యాయమైనదిగ భావించుట లేదు; అయినను, ఇంగ్లండునందలి పోలిషు నాయకులు, రష్యనుసేనల కడ్డు దగుల వద్దని పోలండు నందలి తమ అనుచరులను హెచ్చరించిరి. పోలిషు నాయకులు గర్వపరచిన ఈ నిగ్రహము, ఉభయపక్షముల కును ఎంతవరకు సమాధాన సాధకమగునో చూడవలసియున్నది.

ఇదిగాక ఉత్తరమున బాల్టికు రాష్ట్రముల గూడ తమ రాజ్యములోనివే ననియు, దక్షిణమున బల్గేరియా, రుమేనియా, యుగోస్లావియా, జెకోస్లావియా రాష్ట్రములు గూడ తమ పలుకుబడిలో నుండవలెనని సోవియటు నాయకులు దెలుపుచున్నారు. ఈకోర్కెలు అమెరికాప్రజలకు విరుద్ధముగ గనుపించుచున్నవి. విండెలువిల్కీగారు న్యూయార్కు టైమ్సు పత్రికయందు వెల్లడించిన యభిప్రాయములే ఇందుకు నిదర్శనము. రష్యను సేనలు బాల్టికు రాష్ట్రములను, బాల్కనులను సమీపించు కొలది సోవియటు వైఖరిని గురించి మిత్ర దేశములలో విమర్శలు మరింత యధిక మగుచుండును. సోవియటు నాయకుల కీ విమర్శలు ఆగ్రహము గల్గించుట సహజము. మిత్ర నాయకులీ వివాదములు గురించి ముందుగ నేకీభావమును కుదుర్చుకొనిననే దప్ప, జర్మనీపై సంగ్రామమును సాగించుటకు మిత్ర దేశప్రజల కృతనిశ్చయమున కంతరాయము గల్గింపక మానవు.

రాకపోకలు

మదరాసు, జనవరి 7 —

బాబ్బిలిరాజాగారు నిన్న మదరాసు వచ్చిరి.

ఎం ఎస్. ఎం. శర్మ (కరాచి) జె ఎస్. సహాని, బి. శివరావు (డిల్లీ) ఎ. డి. మని (నాగపూరు) ఎ. ఎస్. అయ్యంగార్లు పత్రికా సంపాదకుల సభకై మదరాసు వచ్చిరి.

అధ్యక్షులు బ్రెల్వీగారు రేపుదయం మదరాసువస్తారు.

విశాఖజిల్లాలో రేషనింగు

విశాఖపట్నంజిల్లాలో రేషనింగు ప్రారంభ కార్యముల ఆర్డరు శ్రీకాకుళం, ఛీఖ్లిపట్నము, అనకాపల్లి మునిసిపాలిటీ లందును, వాటి పరిసర ప్రాంతములందును జనవరి 4 వ తేదీనుండి అమలునకు వచ్చింది. బియ్యం, రాగి, జోళ్లు వస్త్రములకు యీ పుత్తరువు వర్తించును.

ముస్లిము వాణిజ్య సంఘం

మదరాసు ముస్లిము వాణిజ్య సంఘం వారు కమ్యూనికేషన్సు బోర్డుకి ఒక సభ్యుని ఎన్నుకొనుటకు ప్రభుత్వంవారు అంగీకరించిరి. కాని ఏడాదిలోగా మదరాసు వెలుపలనుండు సభ్యుల సంఖ్య మదరాసు సభ్యుల సంఖ్యతో సరిసమానంగా చేసుకొనుటే, యీ ప్రాతినిధ్యం తొలగిపోవునని.

అరువుకౌలు సహాయం

కాంగ్రెసుకు రూజ్‌వెల్టు సందేశం

వాషింగ్టన్, జనవరి 6 —

1944 లో యుద్ధంలో అటోఇటో తేలిపోయే నిర్ణయకు మిత్రబలములు పన్నుకోగలవని ప్రెసిడెంటు రూజ్‌వెల్టు నేడు 18వ అరువు-కవులు చట్టనివేదికలో (కాంగ్రెసు భవనంపిన సందేశంలో) ప్రకటించాడు. మందుగుండు సామగ్రిని నాకలద్వారా విపరీతంగా రవాణాచేయడం జరిగిందనీ, అరువు-కవులు మాహా త్మ్యమే మిత్రబలములు తీసిన గట్టిదెబ్బలకు కారణభూతమనీ ప్రెసిడెంటు వెల్లడిచేసినాడు. నవంబరు ఆఖరువరకు 1860 కోట్ల 80 లక్షల డాలర్ల అరువు-కవులు సహాయం జరిగింది

యుద్ధానంతరం వ్యాపారసంబంధములను పరస్పరం పెంపుచేసుకుంటూ, మిలిటరీ రీత్యా భద్రతను అందరు కలిసి కాపాడుకుంటూ వుండే పక్షంలో విమానాశ్రయములను నిర్మించడం ఉత్తరోత్తర ఏవిధంగా వుండవలెననని నిర్ణయించవచ్చునేగాని, కేవలం అరువు కవులు వ్యవహారమునుబట్టి ఇదమిత్థమని చెప్పడానికి వీలులేదని ఆ నివేదికలో ప్రస్తావింపబడినది.

పెట్రోల్ పంపకంలో న్యాయం

పెట్రోల్ పంపకం యుద్ధానంతరం అన్ని రాజ్యములకు మధ్య న్యాయంగా జరగవలెనని, పెట్రోలు సేకరణకు అందరికీ ఆస్కారం వుండేటం ధర్మమని నివేదిక ప్రకటించింది. అరువు-కవులు ఒడంబడికలలో ఒక షరతును అమెరికా జతపఱచుగోవచ్చునట. 1944 లో మధ్యధరారంగపు పెట్రోల్ సప్లయిలు చాలా వరకు బ్రిటిషు అధీన ప్రాంతముల నుండి రావలెనట

యుద్ధసామగ్రి సేకరణసద్వినియోగం

నివేదికలో యింకా యిలా వున్నది అందరం కలసి నిర్మించిన విమానములు, టాంకులు, ఆహారము, తదితర యుద్ధసామగ్రి అందరం చేరివిని యోగించి శత్రుపరాజయ కాలమున సమీపింపజేయవలెను. యుద్ధవ్యయం అమెరికనులకు, మిత్రరాజ్యములకు అందరికీ అత్యధికమే. యెంత త్వరగా మిత్రబల సంపత్తు ఒకగూరితే అంత శీఘ్రంగా విజయం చేకూరగలదు. వృథాగా ప్రాణాలబలి, ఇతర యుద్ధసామగ్రి విపరీత నష్టం కూడా లేకపోవచ్చు ఇండియా, చైనా, ఆస్ట్రేలియా న్యూజిలాండ్ దేశములకు అరువు-కవులు సహాయం చేయినందున జపానుపై దుముకుడు సాగింది రష్యాసేనలకు అరువు-కవులే అన్నం పెడుతున్నదట.

ప్రస్తుతం సోవియట్ సేనల కిచ్చే రేషన్లు క్రమంగా వుండవంటే అందుకు కారణం అరువు-కవులు సహాయమే బ్రిటిష్ తదితర సైనికుల తిండి సప్లయిలకు అరువు-కవులే అధారభూతం.

అన్ని దేశములనుంచీ అరువు-కవులు పద్ధతి వల్లనే బదులుకు బదులు సహాయం అమెరికాకూ లభ్యమవుతున్నది ఇంగ్లాండునుంచి 871,00,00,00 డాలర్లు, ఆస్ట్రేలియానుంచి 196,00,00,00 డాలర్లు, న్యూజిలాండునుండి 51,00,00,00 డాలర్లు, ఇండియా 56,90,00,00 డాలర్లు విలువగల సహాయం అమెరికాకు ఇంతవరకు చేకూరిందని అంచనా తేలింది. ఇతరబలములు అమెరికను బలములతో కలసి గట్టిగాపోరాడి, అరువు-కవులు పద్ధతిమూలాన, యుద్ధమును త్వరగా ముగింపచేసే అవకాశం కలిగింది. అరువుకవులు విధానం వల్ల అమెరికాకు రాగల మేలు ఇదొకటే అయ్యేటట్లయినప్పటికీ అమెరికా కది అమూల్యమని చెప్పకతప్పదు.

ఆరకాన్ కొండల కావల జపాను విమానాల నాశనం

న్యూఢిల్లీ, జనవరి 6 —

బర్మారంగంలో స్పిట్ ఫైర్ విమానాలు ఇండియానుంచి పనిచేస్తున్నాయని ప్రకటించబడినది ప్రథమ పర్యాయము. ఆరకాన్ కొండల కావల బాడి వచ్చిన 30 జపాను బాంబర్లను జయప్రదంగా యెదుర్కొని కొంచెం మందుమించు వాటినన్నిటినీ గూడా బ్రిటిషు స్పిట్ ఫైర్ 12 వ విమానదళం నాశనం చేసింది. ఇవి చాలా కాలంగా యిక్కడ పనిచేస్తున్నయ్. జపానువిమానాలు పేరుమాటలనికి వచ్చినవి వచ్చినట్లుగ నాశనంచేయబడుచున్నాయి అందువల్ల మిత్రవిమానాశ్రయాలన్నిటి మీదికి బాంబు రావటం మొదలుపెట్టారు. అదేవిధంగా యీవిధ్వంసం జపాను పొంటి విమానాలు తండాలుగ వచ్చేటప్పటికి బాగా లాస్టీ జరిగింది చావగా మిగిలిన జపానువారు పోయి బర్మారంగంలో మిత్రులకు స్పిట్ ఫైర్ విమానాలు పనిచేస్తున్నాయని చెప్పుకున్నారు

జిసీవాలో విమానదాడి హెచ్చరిక

జినీవా, జనవరి 7. —

నిన్న అర్ధరాత్రి దాటినమీదట జినీవాలో విమానదాడి హెచ్చరిక జరిగింది.

సాన్ విట్టోరు మిత్రవశమైనది

మిత్రసేనల విజృంభణ

ఆల్జీర్సు, జనవరి 6 —

అమెరికను పంచమ సైన్యం సాన్‌విట్టోరు అనే గ్రామాన్ని పట్టుకొనెను మంగళవారం రాత్రి అమెరికను సైన్యం 10 మైళ్లు [illegible] గల యుద్ధరంగంలో ఏంపెయగ్రాసాగించెను.

రోము నగరానికి పోయే రహదారిమీద సాన్ విట్టోరు గ్రామమున్నది

ఛటలీ పశ్చిమకోస్తావద్దనున్న అమెరికను పంచమ సైన్యమున్నూ ఈశాలీ తూర్పుకోస్తా వద్దనున్న బ్రిటిషుఅష్టమ సైన్యమున్నూ పెద్ద బ్రహ్మాండమైన యుద్ధమొకటి సాగించుటకు సన్నాహములను చేయుచున్నవని రోము రేడియో ప్రకటించెను. లిరిరు కోస్తావద్ద పెస్కారా మీదకున్నూ [illegible] కోస్తాలో సాన్ విట్టోరు కు ఎడమవైపున మిత్రసేనలు విజృంభిస్తాయి. ఏక్షణంలో విజృంభిస్తాయో చెప్పలేము. బ్రిటిషు అష్టమ సైన్యమునకు కొత్తగా వచ్చినే నాధిపత్యమును సర్ ఒలివరు లెస్లీ గారు వహించారు. మిత్రసేనలు విజృంభించుటకు సర్వధా ఉండుటవల్ల జర్మను సేనా 10 పిఎడలు సేనలు ఆయత్తపరచియున్నాడు ఇందులో యెక్కువ భాగం సీన బ్రిటిషు అష్టమసైన్యం ఉన్న ప్రాంతంలోనే సిద్ధపరచబడెను. మరొక జర్మను డివిజను రిజర్వులో ఉంచబడెను

అమెరికను పంచమసైన్యం సాన్‌విట్టోరును దాటి కాసినోకు పోవలసియున్నది. కాని, అమెరికను సైన్యం సాన్‌విట్టోరు మీదకు సూటిగా పోకుండా సాన్ విట్టోరు ప్రక్కగా యిందుకుపోయి సాన్‌విట్టోరును పరివేష్టించుటకు ప్రయత్నించుచున్నది. సాన్‌విట్టోరు పీఠభూములలో ఇంకా పోరాటం జరుగుచున్నది రోము నగరమునకు పోయే రహదారి అటు అయిదు మైళ్లదూరములోనూ ఇటు అయిదుమైళ్ల దూరములోనూ అమెరికన్ పంచమ సైన్యం విస్తరించియున్నది. యీ 10 మైళ్లే యుద్ధరంగం సేనాపాకు పడమటి వైపునుంచి రొక్కాకు తూర్పుగా విస్తరించియున్నది. సాన్‌విట్టారు గ్రామంలోని యిండ్లనే జర్మనుసైనికులు రమ్మకాకులుగా ఏర్పరచుకొని అచటనే స్థిరంపలను బందోబస్తు చేసికొన్నారు

సాన్‌విట్టోరుకు ఈశాన్యంగా 2 మైళ్లలో 2,300 అడుగుల ఎత్తుగల ఒక కొండను అమెరికనుసైన్యం ఆక్రమించెను

బ్రిటిషు అష్టమసైన్య పురోగమనం

బ్రిటిషు అష్టమ సైన్యం ఓర్టానాకు 3 మైళ్లు ఎగువగానున్న 180 అడుగుల ఎత్తుగల ఒక పర్వతమును ఆక్రమించెను వానిని తిరిగి పట్టుకొనుటకై జర్మను సేనలు తీవ్రంగా ఎదురుదాడులను సాగించుచున్నవి. జర్మనుసేన తిరిలానదీతీరమున స్థిరంగా స్థావరమేర్పరచుకొనియున్నది.

ఈ రంగంలో భారతీయ పటాలములు శత్రుస్థిరంగుల అగ్నివర్షమున కెదురొడ్డి చాలా సాహసముగా పోరాడుచున్నది ఈ భారతీయ సైన్యం సాన్‌టామాసోకు వైరృతిగా ఒకమైలు దూరంలో ఉన్న ఒక గుట్టలనధిరోహించెను ఈ పర్వతి పంక్తికి సినువను టాగిరిగూరికెలో అనే గ్రామము కలదు. అచటినుండి పెస్కారాకు రస్తా కలదు.

పెసావోమీగ బ్రిటిషు డిస్ట్రాయర్లు స్థిరంగులు కాల్చెను

అడ్రియాటిక్కు కోస్తానీదనున్న పెసావో అను రేవుపట్టణంమీద బ్రిటిషు డెస్ట్రాయర్లు స్థిరంగులు కాల్చెను.

క్వైను అమ్మకం

మదరాసు, జనవరి 7 —

జిల్లాలందున్న వైద్యశాలలు క్వైనైను కావలసియున్నచో జిల్లాకార్యనిర్వాహకులకు తామిదివరకు మీదేండ్లాయి ఎక్కడ ఎంత కొంటున్నారో తెలిపి గత మూడేండ్లలో ఎంత మంది మలేరియా రోగులకు క్వినైను నిచ్చినదీ తెలుపవలెనని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు. అది తెలిసికొని జిల్లాకార్యనిర్వాహకులు కోయంబతూరు డెయిరు సూపర్నింటెండెంటు నిర్ణయించేయును.

హిందీ ప్రచారసభ స్నాతకోత్సవం

8 వ తేదీ సాయంత్రం 6 గంటలకు హిందీ పట్టభద్రుల స్నాతకోపన్యాసము ఎస్. ఎ. బ్రెల్వీగారు రేపు సాయంత్రం 6 గంటలకు త్యాగరాయ నగరం హిందీ ప్రచారసభలో యొసంగెదరు. శ్రీ సి. రాజగోపాలాచారి గారు అధ్యక్షత వహిస్తారు

తమిళపత్రికారచయితల ఘనరేషన్

పై ఫెడరేషను వార్షిక సమావేశం జమీన్ ఫిట్టాగోలో ఆదివారం 9 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమగును బ్రెల్వీ గారు [illegible] ప్రారంభిస్తారు [illegible] విశ్వనాథ అయ్యరుగారు అధ్యక్షత వహిస్తారు

కార్పొరేషనువారు ఫ్లాటిం వెనుక యాచకవసతిశాలలం విడుగుట ఏం ఎస్ [illegible] వెలాగారి [illegible] కమిషనరుగా నియమింపబడిరి.

భారతీయుల ఆక్షేపణ న్యాయమైనది

కాసే నియామకంపై ఆస్ట్రేలియామంత్రి

సిడ్నీ, జనవరి 5 —

ఆర్. జి. కాసెను బెంగాలు గవర్నరుగా నియమించుటను గూర్చియు, ఆతని నియామకము విషయమై యింతవరకు భారతీయులు గావించిన వ్యాఖ్యానములను గూర్చియు ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ఎడ్వర్డు వార్డుగారు ఈ క్రిందివిధముగా చెప్పిరి ఇందువిషయమై అభిప్రాయము ప్రకటించిన మంత్రులలో ఈతడే మొదటివాడు.—

కాసేగారి నియామకము విషయమై భారతనాయకులు దెల్పిన ఆక్షేపణలు న్యాయమైనవే యని నా యభిప్రాయము. కాసేగారికి విశేషానుభవము కలదనియు, నూతనోద్యోగమునకు ఆయన తగియున్నారనియు కొందరు వాదించుచున్నప్పటికి భారతదేశ వ్యవహారముల విషయమై విద్యాధికులగు భారతీయులకు గల జ్ఞాన మితనికి లేదు

వలసవెళ్లువారి విషయమై ఆస్ట్రేలియావైఖరి

వలసవచ్చువారివిషయమై ఆస్ట్రేలియాను అవలంబించుచున్న విధానమునుగూర్చి వార్డుగారిట్లు చెప్పిరి

ఆస్ట్రేలియాను శ్వేతులు తెల్లవారిదేశముగా నుంచుటకు ప్రభుత్వమువారు రచలంబించుచుండిన విధానమును లేబర్ పార్టీవారు ఆమోదించుచుండిరి. కాని యితరజాతులకంటె ఆస్ట్రేలియాజాతి యొక్కువను సిద్ధాంతమునుపై నాధారపడి వారి విధానమును సమర్థించుటలేదు ఇది నాటిల సిద్ధాంతము ప్రజాప్రతినిధిప్రభుత్వ విధానమునందు నిజమైన నమ్మకము కలవారికి తమ జాతి యితరజాతులకంటే గొప్పదను సిద్ధాంత మెంతమాత్రము అంగీకారముకాదు. ఆర్థికసంబంధమును కొరకు వలసలకుగాను లేబరుపార్టీవారు వలసవచ్చువారిని నియమించుపద్ధతి నవలంబించిరి క్వీన్సులాండునందు చక్కెర పరిశ్రమలో కర్కశవర్తనతో కన్కాకార్మికులను చెప్పుకొన్నది లగాయతు వారి విధానము కలవంచుచుండిరి. ఇతర జాతులతోబాటు, తమ దేశమునకు వర్తింపవలసిన శాసనములను నిర్ణయించుకొను హక్కును ఆస్ట్రేలియావారికి సమకూర్చుటకై మేము పోరాడుచున్నాము.

ఆంధ్రరాష్ట్రపత్రికా రచయితల సంఘం

వర్ధంతి ఉత్సవము బ్రెల్వీగారికి స్వాగతపత్రం

మదరాసు, జనవరి 7 —

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితలసంఘ సంయుక్తకార్యదర్శియగు శ్రీ వైద్యుల రమణారావుగారు, ఇట్లు వ్రాయుచున్నారు —

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘ వర్ధంతి ఉత్సవములు, జనవరి నెల 8 వ తేదీ శనివారం సాయంకాలము 4-30 గంటలకు, మదిరాసులో చెన్నపురి ఆంధ్రమహాజన సభ సమావేశమందు జరుగును సభకు, కరాచీలోని "సింధుఅబ్జర్వరు" పత్రికాసంపాదకులగు శ్రీ కోటంరాజు పున్నయ్యగారు అధ్యక్షత వహింతురు.

అఖిలభారత పత్రికా సంపాదక మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన, "బాంబాయి క్రానికలు" పత్రికా సంపాదకులగు శయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీగారు, ఆంధ్ర పత్రికారచయితల స్వాగతపత్రమును అందుకొనవలయుతో సంగీకరించిరి. స్వాగతపత్ర సమర్పణము. సభ్యులకు సన్మానము అప్పుడే జరుగును ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘ కార్యవర్గ సమావేశము, ఆరోజుననే సాయంకాలము 3 గంటలకు చెన్నపురి ఆంధ్ర మహాసభా భవనమందు జరుగును.

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘ వర్ధంత్యుత్సవములనూ, బ్రెల్వీగారికిని లితరత్ర సంపాదకులకునూ జరుగు సన్మానమునకునూ, ఆంధ్రపత్రికా రచయితలందరును విచ్చేసి, సభా, సన్మానములందు పాల్గొని, కార్యక్రమమును జయప్రదముగా కొనసాగింపవలెనని ప్రార్థన.

పల్లాలనుండి మదరాసునకు ఈ సందర్భములో విచ్చేయు ఆంధ్రపత్రికా రచయితలందరకునూ తెలుపగతి ఏర్పాటులు నెం 18 తిరువూరికిస్ట్రీ (బజుల్లా రోడ్డు పేటకు) త్యాగరాయనగరంలో, [illegible]

పంచాయతి బోర్డులు

మదరాసు, జనవరి, 7 —

శ్రీ గోదావరి జిల్లా నారుమ్మడి సంచాయతీ బోర్డు అధ్యక్షునిని, కూర్మాపురం పంచాయతీ బోర్డు అధ్యక్షుని ప్రభుత్వం వారు ఉద్యోగం నుండి తొలగించిరి.

బ్రిటను అధికారంపూర్తిగ వదలుకుంటేనే-

కాంగ్రెసు పదవులు స్వీకరిస్తుంది

డా॥ ఖాన్‌సాహెబు ప్రకటన

లాహోరు, జనవరి 3 —

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు డా॥ ఖాన్‌సాహెబ్‌గారు పత్రికాప్రతినిధుల సమావేశంలో ఇల్లా చెప్పారు — కాంగ్రెసుకు పూర్తి అధికారాలిస్తేనే ఈ వగైరా పదవులు స్వీకరిస్తుంది అధికారంలో వగైరా కాంగ్రెసుకు ప్రభుత్వానికి ఇప్పుడిక తగవంతా వచ్చిపడింది. కాంగ్రెసు ప్రజలకు అధికారం కావాలంది ప్రభుత్వానికి అధికారం వదలుకోవటానికి ఇష్టంలేదు.

పరాన్లు - స్వాతంత్ర్యం

పరాన్లు భారతైక్యం కోసం భారతస్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారు. పాకిస్తాన్ పిచ్చివాళ్లకి పట్టలేదు.

సరిహద్దురాష్ట్రంలో మైనారిటీ ప్రభుత్వాన్ని స్థాపించి ప్రభుత్వం రాజ్యాంగంతో ఒక ఆట ఆడుగున్నారు బ్రిటిషు సామ్రాజ్యతత్వం భారత దేశపు పాలిమేరలలో వుండేవర్యంలోనూ నిజమైన ప్రజాస్వామ్య మనేది బూటకమని సరిహద్దు రాష్ట్రంవారికి బాగా తెలుసు

గజిటు ప్రకటనలు

మద్రాసు, జనవరి 7.—

రా॥ సా॥ డి వెంకటరావుగారిని ప. గోదావరి రోడు ట్రాఫిక్ బోర్డు సభ్యులుగ ప్రభుత్వంవారు నియమించిరి

కర్నూలుజిల్లాలో అడిషనలు సెషన్సు జడ్జిగ యస్ ఎ. యం. ఖాను ఐ. సి. యస్. గారిని నియమించిరి.

కాకినాడలో అడిషనలు సబుజడ్జి కోర్టు ఏర్పాటు చేయబడెను.

బెంచి మేజిస్ట్రేటులు

చిత్తూరులో మాలిరెడ్డి గోవిందస్వామి నాయుడుగారిని, సికిందరాబాదులో శ్రీ తంగిరాల రామస్వామిగారిని, బెంచి మేజిస్ట్రేటులుగ నియమించిరి.

కడప, ప్రొద్దుటూరు మునిసిపాలిటీలందు లేమనింగు ఆర్డరు జనవరి 4 వ తేదీనుండి అమలునకు వచ్చెను.

గ్రంథ నిషేధం

'క్రాంతి కారికవాణియా' అను హిందీ పుస్తకమును ప్రభుత్వంవారు నిషేధించిరి.

అనంతపురం జిల్లాలోని, యిరగ చోట్లను నువ్వులు, గోధుమలు గోధుమపిండి అనుమతి లేనిది ఎగుమతి చేయరాదని ప్రకటించబడెను.

కౌంటుకియానో విచారణ

బెర్లిన్, జనవరి 6.—

ముసులోని అల్లుడు ఇటలీ మాజీ విదేశాంగమంత్రి అయిన కౌంటు కియానో విచారణ శనివారం ప్రారంభం అవుతుందని జర్మను ఓవర్సీస్ వార్తాసంఘం కౌంటుతోంది. "కియానోను ఏకాంతంగా ఖైదులో నిర్బంధించారు. మూడురోజులదాకా తువరించేసుకోడు. ఒకపరుపు, చేతులు, ముఖం కడుక్కోవటానికి బేసిను దుస్తులు మేజా అరనిగదిలో వున్నాయి."

తప్పుడురాళ్లు - కూరగాయల వర్తకులకు శిక్షలు

రాజమహేంద్రవరము, జనవరి 5.—

ప్రజలను మోసగించుటకుగాను తప్పుడు రాళ్లను ఉపయోగించుచున్నారనెడి నేరం క్రింద స్థానిక స్టేషనరీ సబు మేజిస్ట్రేటుగారు నిన్న రాజమండ్రి సెంట్రలు కూరగాయల మార్కెట్టుకు జెందిన పదకొండుమంది వర్తకులను శిక్షించిరి. ఇండియన్ పీనలుకోడ్డు 296 సెక్షనుక్రింద ఆరువారములు మొదలుకొని రెండుమాసములవరకు కఠినశిక్షను విధించిరి.

ఆదేశేరముక్రింద ముగ్గురు స్త్రీలకు నూరు రూపాయలు మొదలు నూటయాభై రూపాయలవరకు జరిమానా విధించిరి.

ఈ సందర్భమున సెంట్రలు కూరగాయల మార్కెట్టు నిన్న, నేడు మూయబడినది.

'నవజీవన' పత్రిక

మద్రాసు, జనవరి 5 —

నవజీవనపత్రిక మేనేజరుగా రిజిస్టరు చేయుచున్నారు — [illegible] వ్యవసాయశాలో. హరిజన సమస్యలపరంగా కృషిచేయు సచిత్రమాస పత్రిక, నవజీవన తిరిగి ప్రకటించుటకవలయు ఏర్పాటు లన్నీ చేయబడెను. ఈ నెల 10 వ తేదీకి పత్రిక వెలువడును. బి. యస్. మూర్తిగారు దీనికి ఎడిటర్‌గా నుండుదు.

ప్రకటన

నరసాపురం సబ్‌డివిజను జడ్జివారి కోర్టులో

O. S 18/1933, Madras High Court file A S 443/1935, E P 75/43

వాదులు 1 & 2 Respts డిక్రీహోల్డర్లు — 1 బంగారు రంగరాజు
2 శ్రీఖాకొల్లు కోనయ్య

vs

ప్రతివాదులు - అప్పీలెంట్లు, జడ్జిమెంటు డెటర్లు, —1 బోళ్ల తిరిపన్న, 2 ఈ రామనాథ స్వామి. 3 ఈ సుబ్బారావు, 4 ఈ వీరాస్వామి, 5 ఈ గాంధి, 6 ఈ ప్రకాశరావు రామమూర్తి 4 to 6 మైనర్లు అయినందున వారి యనుతల్లి గులకమ్మ, సా॥ కాలకొల్లు

ఈ కెంబరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకుగాను ప్రతివాదులు తాలూకు యీ దిగువ షెడ్యూలు దాలా శ్రీరాజా నరసాపురం సబుకోర్టులో ది 24-1-1944 నం॥ నాడీన సగలు 11 గంటలు లగాయితు వేలం వేయబడునని యిందుమూలముగా ప్రకటించబడినది.

ఆస్తి వివరం

పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపురంతాలూకా, పాలకొల్లు సబు డి॥ లో చేరిన పల్లం పంచగ్రామంతాలూకు ప్రతివాదులకు చాక్కు భుక్తములు గల

డిక్రీ షెడ్యూలు

			కీ. వ్వే	యగ	రివిజన్	వ్వే యగ	రు అ. పై.
అయిటం-1	జిరాయితీ	పల్లం	నెం 188/B.	1-85	నెం 245/2	0-61	5-13-0
2	డిట్టో	డిట్టో	డిట్టో		245/3	0-32	3-1-0
3	డిట్టో	డిట్టో	డిట్టో		245/4	0-66	6-4-0
4	డిట్టో	డిట్టో	డిట్టో		245/6	0-31	3-4-0
5	డిట్టో	డిట్టో	నెం 188/A		242 పమురు	0-73	7-0-0

పై అయిటంకు హద్దులు -తూర్పు-నం మూరి- లింగయ్యగోమి, పడమర-కాల్వగట్టుకొడ్డు, ఉత్తరం-శ్రీ తీరా రామలింగేశ్వరిసామివారి భూమి నెం 244 యా 2-65 ట్లు భూములున్నవి, యీ గ్రామములో శ్రీ మూలక్షత్రియ సమిల్లు అను పేరు పెట్టిన రైసుమిల్లున్ని అందులో tin రేకుతో కట్టిన షెడ్డున్ను, ధాన్యం పోసుకొనుటకు కట్టిన ధాన్యం godowns న్ను ఇంజనుదొడ్డు మరియు పనియారాలున్ను, పాటి యాపస్తు పుపకరణములున్ను, ధాన్యం నానపెట్టుకొనుటకు కట్టిన కుండీలున్ను, ధాన్యం పుడపెట్టుకొనే tanks న్ను వగైరా యాపస్తు ప్రపకరణములున్ను, ధాన్యం ఆరబెట్టుకొనే కళ్లములు వగైరాలున్ను చెరువున్ను షెడ్డుకు పున్న చెట్లు, ద్వారబంధములు, పిల్లర్లు, బల్లర్లు మైనవగైరా యాపస్తు మిల్లు పామానులున్ను —

పదరు ఆస్తిపయిన లావాదేవీలు దేనిమీన్ని లేవు సర్కారుబాకీ రు 20,000/-

సి. వై. సోమయాజులు,
వాదులతరఫు అడ్వొకేటు

ఏమి జరుగుచున్నా సరే — అక్కడకు

తయారవుతాడు!

"ముఖికివలని అపాయము నుండి" కాపాడబడు చున్నాడు

ఎక్కడ యేతమాషాదుగాని, పోట్లాటలుగాని జరుగుచున్నా సరే అక్కడికి ముందుపోయి హాజరవుతాడు! బాలుడెచటకు పోయినది వల్లికి తెలియదు గాని వాడు తిరిగి యింటికి వచ్చునప్పుడు ఒళ్లంతయు మసి పూసినట్లుండ నని ఆమెకు నిశ్చయముగా తెలియును. ఆమెచే బోధింపబడిన లైఫ్ బాయ్ అలవాటుచే వాడు "ముఖికివలని అపాయమునుండి" రక్షింపబడు చున్నాడని తెలియకపోయిన ఎడల ఆమెయెంత ఆదుర్దాపడియుండునో!

ముఖికిలో క్రిమి కీటకములు పుట్టుచుండుట, అవి యెంత అపాయ కరమైనవి చాల సంవత్సరములకు పూర్వమే వైద్యుడు చెప్పియున్నాడు. ప్రతిదినము లైఫ్‌బాయి సబ్బుతో స్నానము చేయించిన యెడల బిడ్డలను యిట్టి అపాయమునుండి కాపాడవచ్చునని చెప్పియున్నాడు లైఫ్‌బాయి సర్వప్రత్యేకమైన విషనాశనశక్తి గలిగినది హిందు దేశములోకల్లా ఆరోగ్య మును రక్షించగల మూలవస్తువు లైఫ్‌బాయి సబ్బులోమాత్రమే వున్నది — ఇదే లైఫ్‌బాయిని లోకమందంతను ప్రఖ్యాతికి తీసుకువచ్చినది



లైఫ్‌బాయ్

మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది. ఇది మంచి అలవాటు.

ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

L 48-169 TL LEVER BROTHERS (INDIA) LIMITED

సర్వ సౌగనోకెమిత్ అన్ని సెగలకు (మందుల స్టోర్సులలో)

కుష్ఠు, బొల్లి వగైరా

హేమాసుపైలు, సెర, రోయాయిస్వాదు వగ్గారంటి చికిత్స కొత్తగా కనిపెట్టబడినది. జి. వి. రెడ్డి, ప్రోప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తా॥ గో॥ జిల్లా

కాశ్మీర్ దగ్గుల, అమోఘనివారిణి

"లిపరైజ్" పిల్లల కడుపులో బిల్లవ్రాయకి

స్త్రీలు అబలలు కారు శక్తిస్వరూపిణులు

మైసూరు వైశ్యమహిళాసభలో అధ్యక్షురాలి ప్రసంగం

బంగారుపేట, జనవరి 5 —

శ్రీమతీయ మైసూరు వైశ్యమహిళాసభలో సన్నసేను శ్రీమతి చేజర్ల రామరత్నమ్మగారి (కాళహస్తి) అధ్యక్షతన చింతామణి పట్టణమున జరిగెను మైసూరురాష్ట్రము నుండియు, ఆంధ్రదేశమునుండియు చాలమంది వైశ్యయువతులు సమావేశమునకు వచ్చియుండిరి మైసూరురాష్ట్రీయ వైశ్యయువజన సంఘకార్యకర్త అనుబంధముగ జరుగుచున్న ఈ సభకు శ్రీమతి కారుగారు ప్రత్యేకముగ విడుదులను, సౌకర్యములను ఏర్పాటు చేసి యుండిరి

స్వాగతోపన్యాసం

ఆహ్వానసంఘాధ్యక్షురాలైన శ్రీమతి ఆర్ కమలమ్మగారు ప్రతినిధులకు, ఇతర మహిళలకు స్వాగత మొసంగుచు ఇట్లుపన్యసించిరి

"పురుషులతోపాటు మనము కూడా సమాన మానవజాతిగనుండియు, మనము మన హక్కులను వినియోగించి కొనుటలో చాల వెనుకబడి మంచుకు రాళ్ళ యిరిపి స్త్రీల కంటె చాల క్రిందివారుగ నుండుట శోచనీయము దీని కంతియు విద్యాలేమి నివారణయే కారణము మన పిల్లలకు సరిగా చేహూర్చుటలో సరి యుక్తోపాయమును కల్పించుటలో వినియోగించిన మన గృహములు స్వర్గతుల్యములు చేయగలము

ప్రారంభోపన్యాసము

సభను ప్రారంభించుచు శ్రీమతి కారు మూరి సులసీదేవిగారు (మద్రాసు) ఇట్లు ఉపన్యాసము గావించిరి

మన మందరము ఐకమత్యంతో సంఘబలము నుండి నిర్మించి కార్యములను కొనసాగించు కొనవలెను సంఘబలమూ, ఐకమత్యమూ లేనిచో యే కార్యమూ సిద్ధించదు

యుక్తవయసు వచ్చిన పిల్లలకు అనుకూలమైన భర్తను కైకిక, అనగ సమానవయస్కులు, రూప, బుద్ధులుగలవారికి వివాహము చేయవలెనే కాని పెద్దవారు ఆశించే మేడిమిద్దెలు, మోటారుకార్లూ, నౌకర్లు, మర్యాదలు, లాంఛనములు— వీనికి ఆశించి ఆడపడుచుల జీవితములను నాశనము చేయవలదు. అనుకూల దాంపత్యంలేని జీవితము నరకముతో సమానము అనుకూల దాంపత్యమే పెయి లక్షలు, కోట్లు విలువజేయును యిదే నా అనుభవము

అధ్యక్షోపన్యాసము

కాళహస్తి వాస్తవ్యురాలైన శ్రీమతి చేజర్ల రామరత్నమ్మగారు అధ్యక్షోపన్యాసమును గావించుచు ఇట్లు చెప్పిరి —

భావిభాగ్యోదయ ము స్త్రీలయొక్క కోమలహస్తములపైననే యాధారపడియున్నది 'శిశుపాలన' 'పాకకళ' మానవజీవితము నకు ముఖ్యమైనవి ఇవి రెండును స్త్రీల హస్తగతమైయున్నవి మాతయొక్క శిక్షణము పైన యువజనోద్యమము గూడ అభివృద్ధి గాంచ గలదు.

స్త్రీలు అబలలు కారు

స్త్రీలు అబలలని కొందరి వాక్యము స్త్రీ తెన్నటికిని అబలలు కారు. తన యందు కాశక్తి కేక పృదయ బలాన్వితుత్రేని ప్రదర్శించిన గస్పవిశేష ప్రకాశీనమై యున్నారు. స్త్రీలు నిజముగ శక్తిస్వరూపిణులు సంధ్య, నిశాంత, మహిషాసురుల ఉగటార్చిన జగదాంబ యెల్లరకును విదితము. మున్ను త్రిపురార్జులకు తన్నొసగియున్న లేక శక్తిని, వారిచేతగొని త్రిపురాసురులకువిగాని మహాత్రిపురకార్య మును యొనరించెను అనగా స్త్రీలు అబలలు, కులలో యోచించుకొందురు సమస్త చూచ్చాను. బాలగన్మాలియను వాస్తవతీదేవి శక్తి నెట్లు దాగియుండెనో, యటులనే కళి యుగ స్త్రీలశక్తులుకూడ దాగియున్నవని కేంద్రజాలము చున్నది

శ్రీ స్వాతంత్ర్యము

[illegible] స్వాతంత్ర్యమునకై [illegible] స్వాతంత్ర్యం [illegible] కొద్దునడ [illegible] పుచ్చుకొనిన కారు [illegible] నాంతరాయముల నల్ల [illegible] మనసు మనలోనున్న స్వాతంత్ర్యము, [illegible] శక్తులను [illegible] స్వాతంత్ర్యమును [illegible]

మైసూరు వైశ్యసభ

మైసూరు వైశ్య యువజనసభకు నేడు [illegible] 1000 మంది ప్రతినిధులు వచ్చిరి [illegible] 2000 మంది వచ్చిరి [illegible] జాతిల ఎన్నికగుటకు వూలాలతో సరుకరించింది అధ్యక్షుని పూరేగింపు జరిపిరి.

బొంబాయి నిధి నిర్వహణము

గుడుదూరు తిమ్మప్పశ్రేష్ఠి గారి ప్రశంస

ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షులు శ్రీ గుడుదూరు తిమ్మప్ప శ్రేష్ఠిగారు డిశంబరు 31, జనవరి 1, 2, 3, 4, తేదీలయందు బొంబాయి నగరమునకు వెళ్ళి బొంబాయిలో రాయలసీమ క్షామనివారణ కమిటీవారి కార్యక్రమమును పరిశీలించి యీ విధముగా ప్రకటించుచున్నారు

రాయలసీమ క్షామనివారణ కమిటీ (బొంబాయి) వారి మీటింగుకు 31-12-43 నాడు నేను హాజరు అయివుంటిని వారి కార్యక్రమమును గ్రహించితిని వారు వసూలుచేసిన ధనమును క్రమముగా ఆడిట్ చేయించుచు మా పలుకుబడికలిగిన సమర్థమైన కమిటీ సభ్యుల ఎంతకాలమో లోబడి వ్యాపారములో నిల్వచేసియున్నారు ఇంతవరకు రు 26000 విలువగల దుస్తులను, రాయలసీమలో క్షామ నివారణ కేంద్రములకు పంపించియున్నారు ఇదిగాక శ్రీదేవభక్త కొండా వెంకటప్పయ్య సంఘులుగారికి బొంబాయి కమిటీవారి తరఫున సర్కిపరం గ్రామములలో పనుకళ్ళకు ధాన్యం అమ్మించే యేర్పాట్లు చేయుటకుగాను రు 10000 పంపించియున్నారు ధనము, దుస్తులు, దినదినము దర్శనమునకై యింకా వచ్చుచున్నవి శ్రీ చామర్తి నాగేశ్వరరావుగారు తమ అద్వితీయమగు పలుకుబడిని గమనించుచు రాత్రింబగళ్ళు తమ నివాసస్థలమును ఒక బట్టల స్టోర్సుగా మలచి రాయలసీమ ప్రజల మీద మనసు మీద దుస్తులను కుట్టించుచూ లిఖితపూర్వకమైన విదేశపాటికి రాయలసీమకు పంపుచున్నారు

ఇక్కడి నైతిక ఆర్థికలక్ష్యములు కల్గిన కార్యక్రమములో బొంబాయి కమిటీవారు యీ నిధిని పరిపాలించుటచేత రాయలసీమ బాలలకు కొంతకాలము పరకు యీ పుణ్యకార్యం చగలదని నేను నమ్ముచున్నాను ఏకో తాత్కాలికోత్సాహముతో ధనమును పంచిపారవేసి ఖర్చుపెట్టి, ఖాళీచేతులతో బొంబాయి ధర్మదాతలకు అపోహలను కల్పించకుండుటకునూ, ముందుముందుకూడా ఆంధ్రులమీద విశ్వాసము పెరుగుటకునూ వారి కండ్లయెదుటనే వున్న యిట్టి పుణ్యకార్యములతోకూడిన బొంబాయి కమిటీవారి బొంబాయి వసూళ్లను పరిపాలించుట ఆంధ్రుల పరువు ప్రతిష్ఠలను వృద్ధిచేయుటకు ఉన్నవిధముల తగినపద్ధతి యని చాలా ఆనందములో నేను నా అభిప్రాయమిచ్చుచున్నాను బొంబాయిలోని ధనికులు వారంతవారే నేను వున్న నాల్గురోజులలోను పెరిషోనులో శ్రీ నాగేశ్వరరావుగారిని పిలిచి నిధికి ధనము, దుస్తులు పంపించుట మాడగా రాయలసీమ యెడుగుయొక్క ప్రభావము యిచ్చట వారికి బాగా జరిగియుండుట నాకు స్పష్టమైనది ఆంధ్రుల మీదగల యీ విశ్వాసము చెదరకుండా వుండవలెనంటే బొంబాయి రాయలసీమ కమిటీవారిమీద మనదేశములో కూడా అంత విశ్వాసమే చూపుట పుణ్యములకు మంచిది ఈ బొంబాయి కమిటీకి అధ్యక్షులైన శ్రీ దివానుబహదూర్ నారాయణరావు శాయన్నగారు యీ విషయములో పుచ్చుకొనుచున్న శ్రద్ధ చాలా ప్రశంసనీయము రాయలసీమవారి తరఫున శ్రీ దివానుబహదూరుగారికి నా వందనములు సమర్పించుచున్నాను

ఈ సందర్భములో బొంబాయి కమిటీ వారికి ఆంధ్రమహాసభ తరఫున వచ్చిన నాకును యెటువంటి అభిప్రాయ భేదములు లేవనిన్ని, రాయలసీమ ప్రతినిధుల అభిప్రాయముతోనే బొంబాయి కమిటీవారు లోకి భరించి వారి కార్యక్రమమును నడుపుదున్నారనియు యీ విధమైన అభిప్రాయము ఎందరులకు గా తెలియజేయుచున్నాను

చీరాల నక్రమముల చిల్లర విక్రేతల సంఘం

[illegible] గాంధి టోపీ స్టోర్సులో శ్రీ [illegible] ఆదినారాయణగుప్తగారి [illegible] వస్త్రముల చిల్లర విక్రేతలు [illegible] కర్చనట్టులను నివారించుకొనుటకు [illegible] వస్త్రముల [illegible] సంఘము [illegible] వారు [illegible] కార్యదర్శి [illegible] శ్రీ [illegible] గారు (ఆంధ్రపత్రిక [illegible]) కార్యదర్శి, [illegible] రామస్వామి [illegible] మరి తెదిరులు స్థానిక [illegible] వస్త్రములకు మినహాయింపు

చీరాల, జనవరి 1 —

[illegible] లేదా అంచుల అద్దకపు వస్త్రములు, గత డిశంబరు [illegible] నిల్వయున్నవి [illegible] నిల్వలు [illegible] ఈ [illegible] ఆదినారాయణ [illegible] ఈ [illegible] ఆదినారాయణ [illegible] ఈ [illegible] ఆదినారాయణ

మూడు నక్షత్రాల

ప్రపంచమంతటా ప్రతి యిళ్ళలో ఆరోగ్యాని కవసరమైన ఎ. బి. సి. డి. విటమినులు కలవు. తరిగిపోవుటకు లేదు. ఏజన్సీ వివరములకు వ్రాసికొనుడు:—

(T. BROS.) Agency Depot,
Box No. 5515 BOMBAY.

శతమూలికాదిలేహ్యము. &
సర్వరోగ ప్రకాశిని సింధూరము

కడుప్పుడుగుబ్బలు, పూతలు, కడుపునొప్పులు, కడుపునొప్పులు మొదలగునవి. స్త్రీల ఋతుదోషములు, కడుపునొప్పులు మొదలగునవి. ఆంధ్రదేశమంతటా మా ప్రాంతీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు కలవు.

శ్రీ భుజంగరావు వైద్యశాల, తాళ్లరేవు, తూర్పుగోదావరి.

విమానపుత్రునికి పురోభివృద్ధి కరమగు మంచి ఉద్యోగం



భారతీయ నౌకాదళం యొక్క కమ్యూనికేషన్స్ శాఖలో

మీ పుత్రుని వద్దకి అవకాశాలు గల నౌకా వుద్యోగం ఎన్నుకోండి. అతను యువకుడు, సూక్ష్మ బుద్ధికలవాడు అయివుండి, మెట్రిక్యులేషన్ గాని దానితో సమానమైన మధ్యమ పరీక్షగాని ప్యాస్ అయి వున్నట్లయితే భారతీయ నౌకాదళం కమ్యూనికేషన్స్ శాఖలో చేరవచ్చును.

ఉచితము:—భోజనం, బట్టలు, జీతం, వైద్యసహాయం.

మంచి జీతము:—
సాధారణ సిగ్నల్‌మన్ మరియు టెలిగ్రాఫిస్ట్ వీరికి జీతం నెల ఒకటికి రూ 60/- లతో ప్రారంభించి రూ 110/- ల వరకు చీఫ్ యెమెన్ ఆఫ్ సిగ్నల్స్ మరియు చీఫ్ పెట్టి ఆఫీసర్ టెలిగ్రాఫిస్ట్‌గా పెరుగును.
రేడియో మెకానిక్కుకు నెలకొకటింటికి రూ 90/- లతో ప్రారంభమై రూ 180/-ల వరకు చీఫ్ రేడియో మెకానిక్కుగా పెరుగును. మెట్రిక్యులేషన్ గాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాస్ అయి వుండడానికి తోడు రేడియో ఇంజనీరింగులోకూడా బాగా డిప్లమా వుండవలెను.

మంచి పురోభివృద్ధి:—
పెద్దజీతాలు పొందుటకు, విధించిన పరీక్షలు ప్యాసు కావడానికి వ్యక్తికి గల సమర్థత ఖచ్చితం, మరియు ప్రవర్తనమీదను, నాయకుడు కావటానికి కావలసిన లక్షణాల మీదను ఆధారపడి యుండును. వారంట్ ఆఫీసర్ పదోన్నతి కావటానికి అవకాశాలున్నవి. అందులో జీతాలు నెలకు రూ 300/- ల నుండి, రూ 460/-ల వరకు పెరుగును. సముద్రంమీద పనిజేసే కాలములో రేషన్స్‌కు బదులుగా రోజుకు రూ 2/-ల ఇవ్వబడును.

ఈ క్రింద ప్రకటించినవాటిలో దగ్గరగా నున్న టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసుకు దరఖాస్తు పెట్టుకొనుడు.

పుదుపేట లైన్స్,
మౌంట్ రోడ్, మద్రాసు.
'పోస్టల్ మేనర్' బందర్ రోడ్,
బెజవాడ.

RIN
INDIAN NAVY
COMMUNICATIONS BRANCH

ఆర్.ఐ.ఎన్.
ఇండియా నౌకాదళం
కమ్యూనికేషన్స్ శాఖ

గర్భనాల్ (రిజిస్టర్డు)

గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులకు అమోఘమైన చికిత్స.
ఒకసారి వాడిచూచిన దాని గుణము తెలియగలదు.
కమిస్టు లందరివద్ద దొరకును.

కాట్ని (సి. పి.) నుండి ఒక స్త్రీ వ్రాయుచున్నది:—మీమందు నాకు బాగా పనిచేసినది. నీప్పులోను, పొత్తికడుపులోను భరింపరాని బాధ యుండెడిది. ఇంగ్లీషుమందులు యెన్ని తీసికున్నను ప్రయోజనం లేకపోయెను. నా స్నేహితురాలు మీమందును గురించి చెప్పగా నేను వాడితిని. ఇపుడు బాగా స్వస్థత చేకూరినది. నేను దానిని కొంత మంది నా స్నేహితురాండ్రకు గూడ శిఫారసు చేయుచున్నాను.
(సం.).....

విజయ ఫార్మసీ, — త్రిచూరు.

ధర్మాదాయాల చట్టం

సవరణబిల్లుపై విమర్శ

బరంపురంనుండి శ్రీ నై. గో. శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:—

మద్రాసు హిందూ ధర్మాదాయముల బోర్డు చట్టమును సవరించుచు, ప్రభుత్వం వారొక బిల్లును ప్రజాభిప్రాయార్థం ప్రకటించియుండిరి. బోర్డువారికి దేవాలయములపై తనికీ అధికారములు సెక్షన్ వన్ చేయుచు, దేవాలయ సంఘములను రద్దు చేయుచు, ట్రస్టీలనుమాత్రం వుంచి, జిల్లాలో అసిస్టెంటుకమిషనరులను ప్రత్యేకముగా నియమించి, వారికి బోర్డు అధ్యక్షులను యిచ్చే అధికారము చొప్పున దేవాలయములపై పరిపాలనయందు తనికీ యెక్కువ ప్రత్యేక చేయుటకు సవరణచట్టము అవకాశ మొసంగుచున్నది. బోర్డు పరిపాలనక్రింద నున్న యుపసంఘముల పర్యవసులో కొంత అనుభవం గల్గియుండుటచే, కమిటీల—హుకూము లోని దేవాదాయములు యెట్లు దుర్వినియోగమవుచున్నవో తెలియుటచే, అట్టి లోపము సవరించుటకు యీ సవరణ చట్టము యెంతయు ఉపయోగపడగల దని చెప్ప సాహసించుచున్నాను.

దేవాలయములు ప్రాచీన కాలమునుండు రాజుల పాలనలోనే యుండేవి. దేవాలయములను పరిపాలించే బాధ్యత రాజుపైనే గలదు. 19 వ శతాబ్దము నందు కూడ పరిపాలనక్రమము ఇట్లుండెను. అన్యపు దేవాలయము లన్నియు చక్కగా న్యాయముగ భక్తజనోపయుక్తముగా నిర్వహింపబడు చుండెడివి. ధర్మాదాయములు దుర్వినియోగపరచుటకు అవకాశ ముండెడిదికాదు. సర్ టి. ముత్తుస్వామియ్యరుగారు, దేవాలయాలనిర్వహణమునుగూర్చి యిట్లనుడివియుండిరి. "ఆకాలంలో దేవాలయములను పరిపాలించుటయందు ఉన్నతస్థాయి మచలించి పాలితప్రజల అభిమానమును చూరగొనిరి. అందుకు యీ దేవాలయ పరిపాలనా శాఖను గూడ ఒక ప్రభుత్వశాఖగా నూర్చివేయుటే సాధనము. అందుకు అవసరమయితే ఖర్చులు ప్రజల సన్నుల రాబడినుండి ఖర్చుచేయవచ్చును."

అనధికార సంఘాల పరిపాలన

ప్రభుత్వపరిపాలనా శాఖలలో ఒకశాఖగా దేవాదాయములబోర్డును మార్చివేసి, దానికి రెవిన్యూ, పోలీసుశాఖలకున్నటువంటి అధికారాలిచ్చుటవలన చాలా లాభము కలుగును. ప్రజల ఉపయోగార్థము, ధర్మదాతలచే నిర్మింపబడిన దేవాలయములు, కుటుంబములు, స్థానికపార్టీ విచ్ఛేదాలు, వ్యక్తిద్వేషాలకు సరియగు నాశనం. అధికారులు కమిటీల నిర్వహణమునుండి తప్పిపోవును. అధికారేతరసంఘముల పరిపాలనయందున్నంత కాలం ధర్మాదాయములు, మునిసిపాలిటీలు, లోకల్‌బోర్డుల కన్న హీనంగా నుండుచున్నవి. ప్రస్తుతచట్టం పరిపాలనయందు అధికారేతర సంఘాలు తమ విధిని సరిగా నిర్వహించుట లేదని అనేక విధముల రుజువయినది. ఎన్నుకొనబడిన దేవాలయ సంఘములుగూడ తమ బాధ్యతను సరిగా నిర్వహించుటలేదు. పార్టీ వైషమ్యాలు ప్రబలుచున్నవి. 25 జిల్లాలలో 22 జిల్లాలందు అధికారేతర దేవాలయ సంఘముల పరిపాలన నిలిచిపోయి, చట్టంలో 60 (ఎ) సెక్షను ప్రకారం బోర్డువారే అధికారం స్వీకరించి పరిపాలించుచున్నారు. మిగిలిన మూడు జిల్లాలలోగూడ సంఘములు సంతృప్తికరంగా పనిచేయుటలేదని అధికారులే తెల్పుచున్నారు. ఇట్టి సంఘములను ఎత్తివేసినచో ప్రతి జిల్లాయందును పూర్తిగా యీ కార్యమునందే నిమగ్నుడైయుండు జీతంగల ఉద్యోగియుండి, ఆ జిల్లాలలోనుండు దేవాలయములన్నింటి పరిపాలనా దగ్గరుండి తనికీచేయుటవలన, సవరణచట్టములో సూచింపబడిన అసిస్టెంటు కమిషనరులు అట్టి ఉద్యోగులుగ నుద్యోగింపబడిరి. దూరమున మదరాసులోనుండు బోర్డు కమిషనరులు సిబ్బందిద్వారా యీపని జరుగుట కష్టము. కావున, దేవాలయ సంఘములను ఎత్తివేసినప్పుడు వారిస్థానే జిల్లా కొ అసిస్టెంటు కమిషనరు నియమించుటవలన, దేవాదాయముల పరిపాలనయందును, బోర్డు వ్యవహారములందును ఐకమత్యము, సమర్థత, యుండి పని చురుకుగ జరుగుట నెరవేరగలదు. హి. దూ. రి. బోర్డు సభ్యులలోనే ఐకమత్యము లేదని బోర్డునివేదికలు, సవరణ చట్టం కారణోద్దేశములందు తెలుపబడెను. అందువలన పరిపాలనావిధానం కుంటుపడెను. బోర్డు నిర్మాణ విధానం సవరించి యితర ప్రభుత్వశాఖలవలెనే యీ బోర్డునకు గూడ అధికారము లిచ్చి, బాగుగ నిర్వహింపబడిన దేవాదాయములను సరిదిద్దుటకు, కమిషనరులకు అగ్రహారమునకు అధికారి అవకాశము లిచ్చుట శేషస్థానములకే ఉత్తరోత్తరా లాభించును. లేకున్న దేవాదాయములు స్వార్థపరులను అధికారేతరధర్మకర్తలు కమిటీసభ్యులు స్వాహా చేయుదురు.

కొద్దిసంవత్సరముల క్రిందట, కాంగ్రెసు మంత్రివర్గమువారున్నప్పుడు హి. దూ. రి. బోర్డుచట్టం సవరణ తలపెట్టి, నాన్‌ఆఫీషియలు కమిటీలను యెత్తివేయుచు, చీఫ్ కమిషనరు అతనిక్రింద డిప్యుటీ కమిషనరులను నియమించవలెనని చూచిరి. ఆ బిల్లు ప్రజాభిప్రాయముకొరకు ప్రకటించబడెను. కాని చట్టరూపం దాల్చులోపున కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా నొసగెను. ఇప్పుడు ప్రభుత్వంవారు తలపెట్టిన సవరణలో యించుమించు అట్టి మార్పులే ఉద్దేశింపబడినవి.

రుసుము హెచ్చింపు

ప్రస్తుతసవరణలో యింకొక విషయం సర్వజనాంగీకారం కానేరనిది గలదు. అదివరకు రాబడిలో నూటికి $1\frac{1}{2}$ కట్టుబడి చెల్లించుచున్న చిన్న దేవస్థానములుగూడ బోర్డునకు రూ. 3/- చొ॥న యీకమందు చెల్లించాలన్నారు. ఆ దేవాలయములకు యిదివరకున్న తనికీ యీకమందుగూడ బోర్డువారు చేయుదురు, కాని ఎక్కువ సౌకర్యము లేవీ చేయరు. కనుక అనవసరంగా వారికి కట్టుబడి కెట్టింపుచేయుట, చిన్న దేవస్థానములకు గాని పెద్దవాటికి గాని కష్టంగానే యుండవచ్చును. బోర్డు ఆదాయం పెంచుటకు యీ మార్గంకన్న యింకోమార్గం ప్రభుత్వంవారు చూచుట మంచిదేమో.

సవరణ చట్టమునందు దేవాదాయముల అధికారేతర ఆడిటుపద్ధతి సంతృప్తికరంగా లేనందున, డిపార్టుమెంటువారే ఆడిట్టుచేయించే ఏర్పాటు చేయదలచిరి. ఇది యెంతయు సమంజసముగ నున్నది. సహకారసంఘములందు గూడ యిటువంటిమార్పు జరిగినది. దీనికి దేవస్థానముల ధర్మకర్తలుగాని, దాతలుగాని ఎటువంటి ఆక్షేపణ యుండరాదు.

ఒకసారి సరకు అమ్ముకుండుట

నేరంకాదని హ.గో. సెషన్సుజడ్జీతీర్పు

(మా విలేఖరులవద్దనుండి)

ఏలూరు, జనవరి 5:—

వర్తకుడు తనవద్దనున్న సరకును ఒకసారి మాత్రము అమ్ముటకు నిరాకరించుట "నన్ను అమ్ముకుంటా నిలువనీయుట" అనే నేరము చేసినట్లు ఎంచుటకు వీలులేదని హ. గో. జిల్లా సెషన్సు జడ్జీగారు ఎస్. కె. ఎస్. వాయిస్‌గారు నిన్నటి రోజు చెప్పిరి.

నరసాపురం జాయింటుమేజిస్ట్రేటైన కారుమూరి సుబ్బారావు అను వర్తకుడు 22-4-43 తేదీని, ఒక గ్రామస్థుని తనకొట్టులో నిప్పుపెట్టెలు లేవని సంబోధించెను. వెంటనే తహసీల్దారుగారు వచ్చి కొట్టు సోదాచేయగా కొట్లో అనేకగ్రోసులు అగ్గిపెట్టెలు కనుగొనబడెను. దీనిపై డిఫెన్సు చట్టముక్రింద వర్తకుడు సరకు ఉంచగా అమ్ముటకు నిరాకరించి, సరకు నిలువచేయు ప్రయత్నించెనను నేరముచేసెనని, అతనిపై కేసుపెట్టబడెను. నరసాపురం జాయింటు మేజిస్ట్రేటుగారు కేసు విచారించి, నిందితుడు రు 500 రూపాయలు జరిమానాచెల్లించవలెనని తీర్పు ఇచ్చిరి.

అప్పీలు-తీర్పు

ఈ తీర్పుపై నిందితుడు అప్పీలుచేసెను. నిందితుని తరఫున వాదించుటకు, ఎవరైన వర్తకుడు ఒకరోజున లేక ఒక్కసారి సరకు అమ్ముటకు నిరాకరించినంత మాత్రమున నేరము కాజాలదని, అది దేనికి పర్యాయములుగాని, సరసగా కొన్నిరోజులు, ఆప్రకారము సరకు అమ్ముటకు నిరాకరించి సరకు దాచినచోటనే సరకు నిలువచేయు నేరము చేసినవాడగునని చెప్పబడెను. బొంబాయి హైకోర్టువారు కూడ ఈవిధముగ ఈమధ్య తీర్పొసంగిరని తెలుపబడెను.

జడ్జీగారు పైవాదన అంగీకరించి నిందితుడు డిఫెన్సు రూలు 81 (4) క్రింద నేరము చేసిన ట్లెంచుటకు వీలులేదని చెప్పుచూ, క్రిందికోర్టుతీర్పు రద్దుచేసి నిందితుని వదలివేసిరి.

ఈ అప్పీలులో, వర్తకుని తరఫున శ్రీ అవని రామారావుగారును, శ్రీ నిడుమోలు వెంకట శివరావు (నరసాపురం)గారును, ప్రభుత్వం తరఫున శ్రీ ఆర్. వి. రామారావు నాయుడు(పబ్లికు ప్రాసిక్యూటర్)గారును వాదించిరి.

ఏలూరు మార్కెట్టు తగులబడిపోవుట

ఏలూరు, జనవరి 5:—

ఏలూరు మ్యునిసిపలు మార్కెటులోని పక్కా కొట్లవరుస (14 కోట్లు గలది) గత రాత్రి 10 గంటలకు తగులబడిపోయెను. ఈ కొట్లు, దృఢముగా నిర్మింపబడినవగుటచే, ఇవి తగులబడిపోవుట పురవాసులందరికి ఆశ్చర్యము గొల్పినది. ఇందువలన మ్యునిసిపాల్టీకి సుమారు రు 30000 నష్టమున్ను, వర్తకులకు 4000 నష్టమున్ను సంభవించినది.

చీరాల

జనవరి 4:—ఈ పురిలో అధికార్లు మరియొక అసిస్టెంటు కమ్యూనియల్ టాక్సు ఆఫీసును ఈ నెలనుండి ఏర్పాటుచేసిరి. యిందులో పనిచేయుటకు సత్తెనపల్లి సబ్‌మేజిస్ట్రేటుగ పనిచేయుచున్న కోటంరాజు విశ్వనాథంగారిని నియమించిరి. వారు నిన్న చార్జీ తీసుకొనిరి.

స్థానిక వార్తలు

తాళాట్టు వ్యాపారం లైసెన్సు

మదరాసు, జనవరి 7:—

మదరాసు తాళాట్టు పట్టి వ్యాపార చట్టం (1943) ప్రకారం వ్యాపారస్థులు లైసెన్సు తీసుకుని రూ 10 చెల్లించవలసియుండునని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

పశువుల వధ

మాంస విక్రయం కొరకు పశువులను వధ చేయునపుడు (1) 10 సం॥ లోపు వయస్సు గల ఆవులు, దూడలు (2) పాలిచ్చే ఆవులు గేదెలు (3) పాలుతో నున్న మేకలు (4) ప్రసూతం పట్టి పోయినవి కావలసి పశువైద్యశాఖవారిచే, చూడబడునని ప్రభుత్వంవారు కిషన్ రావుగారి ప్రశ్నకు సమాధానం ప్రకటించిరి. ఈ పరిస్థితిలో పశువధ చేయడం యని సందేహం వచ్చినప్పుడు, గుర్తుచేసినట్లే యెంచి, పశువధ పిటిషన్లు అసిస్టెంటు పశువుపట్ల పట్టిపోలీసు తెచ్చుకొని కాని సత్యదేయరాదు.

పెన్నిసులు బంగారు, పింగాణీ, గోల్డు స్క్వాషు బంగారు విక్రయించు వారందరు

సీలు కస్టయిసు కంట్రోలుగారికి రుసు పడ్డ సరకు, దాని ధరలు తెలిపి, గిరువాలి లెక్కలు సరిగా నుంచాలని ప్రాపిగేటింగు ఆర్డినెన్సు ప్రకారం ఉత్తరువు ప్రకటించబడెను.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:

వెల్లింగ్టన్—"కృష్ణప్రేమ"
హిందీ:
సాగర్—"నజీమ"
స్టార్—"కాశీనాథ్"

కాశీనాథ్

అమిత్ బరన్. సంసారాలేని నున్నవాడు నటించిన న్యూథియేటర్సువారి కాశీనాథ్ నిన్న స్టార్‌లో ఆరంభమైంది. నితిన్ బోస్ డైరెక్టుచేశాడు. కాశీనాథ్ అనే పేద బ్రహ్మణ బిడ్డ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయి, ఒక జమీందారింట పెరిగి, అతని కుమార్తెను పెళ్లి చేసుకుంటాడు. అల్లారుముద్దుగా బాల్యమంతా సౌకర్యాలు కష్టంలో వుండగా ఆడుకోవటానికి జట్లగా కుటుంబంలో కలతలు రావడం వలన కాశీనాథుని సర్వస్వం పెట్టి కాపాడుట ఇతివృత్తం.

సెన్సార్—"రోబో"
ప్రభాత్—"వైదేహి"

అరవం:

బ్రాడ్వే—"ఆరుంగతి"
బాలగన్—"శివకవి"
క్రౌన్—"మంగమ్మ శపథం"
సరస్వతి—"ఆర్యమాల"
గెయిటీ—"హరిశ్చంద్ర"

ఇంగ్లీషు:

రాక్సీ—The Corsican Brothers
వెస్టు ఎండ్—Across the Pacific
న్యూగ్లోబ్—Two Senoritas From Chicago
న్యూఎంపిస్టన్—Forever and a Day
మినర్వా—Dr. Jekyll & Mr. Hyde
కానో—Alexander's Rag-time Band
సినిమా సెంట్రల్—Adventures of Captain Marvel

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 7:—

(531 పౌ॥ బాగా 1-3 ఎక్సు బోర్డు-ఇచ్చినవి) గ్రోత్తరకం సెపిన్‌పర్సు మద్రాసు ధర 73/-
,, 74-0-0
,, ఆఫీసురకం 72-2-0 72-12-0
పదునెనగగూడ (బంగ్లీషుకాంతి 500 పౌను గలది 1-3 రెక్కరకం 179-0-0
ఎక్సెల్లర్ సెల్యులాయిడ్సుతో గూడా రూ. 166-10-0
కొలంబియనుగూడ 88 పౌను గల సైజు 1-3 18-12-9
కొబ్బరి కాయలు (సిలోను రకం)
,, 1100 కి రు 150-0-0 160-0-0
రంగూనురకం డి॥ 80-0-0 100-0-0
ఆలందరు (మిల్ డిపార్టు) ఎక్సెల్లెంటర్ ఇంగ్లీషు కాంతి 500 పౌను గలది 1-ప రకం 213-0-0
చక్కర—
కానూపరు 45-15-3 47-1-0

బంగారు వెండి ధరలు

మదరాసు, జనవరి 7:—

పదరాసు 1-3 (బంగారు రంగు) 49-7-0
పదరాసు 1-3 (నిల్లన రంగు) 49-9-0
పెద్దబంగారు తులం 71-10-0
గోల్డు మూసా తు 1-3 71-1-0
పీసువెండి తులము 100-3 (తి) 130-12-0
వెండి తులం 1-3 1-4-0

మదరాసు విశ్వవిద్యాలయంవారు ఎ. మరి యమలాంబైగారికి ఎం. ఎస్. సి. డిగ్రీ యిచ్చిరి.

ఆరోగ్యమందిరము

సర్వసుఖైదాధనము

గవర్నమెంటు రిజిస్టరు చేయబడినది.

ఈ యుష్ణపు మూలికా వైద్యపు ఇచ్చట మేము చేరిచ్చుచున్నారు తెలియనున్నారు. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, ఎ.ఎం., ఎం.బి. బి.ఎస్., గారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నిరాశించుటకు చక్కని వసతులు గలవు.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.
In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—
R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

తప్పక చూడవలసినచిత్రము. స్టార్‌లో 'కాశీనాథ్' చూడండి.
6-1-44 (గురువారము) నుండి ప్రారంభము
డా॥ చటర్జీగారి ప్రసిద్ధ నవలనుండి వెండి తెరమీదకెక్కిన దివ్యగాథ
కాశీనాథ్
నటీనటులు:—అమిత్ బరన్, భారతీదేవి, నవాబ్, కేమో, జిలిబోస్, బేబిలతా, సుందరాంబ్ (కూతవేరు).
డైరెక్షన్: నితిన్ బోస్, సంగీతం: పంకజ్ మల్లిక్.
మా స్వదేశీయులను కరగించును.
6-1-44 గురువారమునుండి, స్టార్ టాకీసు
కలకత్తా ఫిలిం యిండస్ట్రీ వారి విడుదల

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలా కాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా రోజు రాత్రుల పుచ్చుకొన్న సంతానము లగును. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"లో వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలకొలది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదినుప అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

రూబీ జనరల్
యిన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.
పూర్తిచేసిన జీవితభీమా వ్యాపారము నాల్గవయేట ఒకకోటికి మించినది.
అభివృద్ధిని గమనింపుడు:

1940	మొదటియేడు	రు.	30,00,000/-	పైగా
1941	రెండవ ,,	రు.	52,00,000/-	,,
1942	మూడవ ,,	రు.	55,00,000/-	,,
1943	నాల్గవ ,,	రు.	ఒకకోటి రూపాయలుపయిగా	

అభిమానులకు మా కృతజ్ఞత
కంపెనీ తరఫున పనిచేసినవారికి మా హృదయపూర్వక అభినందనములు.
యావస్మందికి నూత్న సంవత్సర అభినందనములు.
ప్రిన్సిపల్ ఆఫీసు: 21, దర్యాగంజ్, ఢిల్లీ. | మద్రాసు బ్రాంచి: 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.